వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
ఆదివారం 15 అక్టోబర్ 2023 | 16 పేజీలు



## ఎన్నికల నోడల్ అధికారులు పకడ్బందీగా విధులు నిర్వహించాలి

**-జిల్లా ఎన్నికల అధికారి సిహెచ్.శివలింగయ్య**



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
ఎన్నికల నోడల్ అధికారులు పకడ్బందీగా విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి సిహెచ్.శివలింగయ్య సూచించారు. శనివారం జిల్లా ఎన్నికల అధికారి క్యాంపు కార్యాలయం నుంచి జిల్లాలో అసెంబ్లీ...

2లో..

- రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చిన మహిళలు
- ఆకర్షణీయంగా నిలిచిన బతుకమ్మలు
- తెలంగాణ రాష్ట్ర పండుగ

# బతుకమ్మ వేడుకలు ప్రారంభం



*హన్మకొండ ప్రభాతవార్త*
తెలంగాణ సాంస్కృృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ. తెలంగాణ అస్థిత్వం బతుకమ్మలోనే ఉంది. తెలంగాణ గడ్డపై బతుకమ్మ వేడుకలను దశాబ్దాలుగా జరుపుకుంటున్నారు. ఈ పండుగ జరుపుకోవడానికి ఎన్నో కథలు ప్రచారంలో ఉన్నాయి. ప్రతి సంవత్సరం శీతాకాలం తొలిరోజుల్లో బతుకమ్మ పండుగ వస్తుంది. ఆశ్వయుజ మాసం అమావాస్య రోజున ఎంగిలి పువ్వుతో ప్రారంభమయ్యే బతుకమ్మ సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది. తొమ్మిది రోజుల పాటు నిర్వహించే ఈ పండుగను తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర పండుగగా జరుపుకుంటారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా శనివారం బతుకమ్మ పండుగ వేడుకలు ఆనందోత్సాహాలతో మహిళలు జరుపుకున్నారు. రంగురంగుల పూలతో నిలువెత్తు బతుకమ్మలను పేర్చి ప్రధాన కూడళ్లలో ఒక చోట పెట్టి చప్పట్లు కొడుతూ పాటలు పాడుతూ వేడుకలను జరుపుకున్నారు. ఈ వేడుకలు అంబరాన్నంటాయి. దసరా సెలవులు ప్రకటించడంతో బాలికలు కూడా పెద్ద ఎత్తున వేడుకల్లో పాల్గొన్నారు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రిభువనగిరి జిల్లాల్లోని గ్రామాలు, పట్టణాలు బతుకమ్మ సంబురాలతో నిండి పోయాయి. ప్రధాన వీధుల్లో పండుగ వాతా వరణం నెలకొంది.

## పొన్నాలను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించిన... మంత్రి కేటీఆర్

- పొన్నాలతో కేటీఆర్ భేటీ
- సీఎం కేసీఆర్‌ను కలవనున్న పొన్నాల



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల ముందు రాజకీయాలు శరవేగంగా మారిపోతున్నాయి. నేతలు ఆగట్టు నుంచి ఈ గట్టుకు దాటిపోతున్నారు. తాజాగా కాంగ్రెస్‌లో సుధీర్ఘ అనుబవం కలిగిన సీనియర్ నేత, మాజీ పీసీసీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య హస్తానికి గుడ్‌బై చెప్పారు. రాజీనామా చేసి కొన్నిగంటలైనా గడవకముందే బీఆర్ఎస్ పెద్దలు సంప్రదింపులు జరిపి కారెక్కించడానికి ప్రయత్నాలు షురూ చేసింది. మంత్రి కేటీఆర్ స్వయంగా పొన్నాల లక్ష్మయ్య ఇంటికి వెళ్లి బీఆర్ఎస్‌లోకి రావాలని ఆహ్వానించారు. దీంతో మంత్రి ఆహ్వానాన్ని పొన్నాల కూడా స్వాగతించారు. పొన్నాలతో భేటీ తరువాత కేటీఆర్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. బలహీనవర్గాల బలమైన గొంతుక పొన్నాలను బీఆర్ఎస్‌లోకి రావాలని ఆహ్వానించినట్లు తెలు పగా సాను కూలంగా

2లో...

**పోలీసులకు పస్ర ఏరియాలో వాహనాల తనిఖీలు పట్టుబడిన వైనం**

# గంజాయ్ రాకెట్ గుట్టు రట్టు

2లో..



- ఆంధ్ర నుండి హైద్రాబాద్‌కు అక్రమ రవాణా
- గోనెబస్తాలు, పెరుగు బకెట్లలో బొలోరా వాహనంలో రవాణా
- అటవీ శాఖ చెక్ పోస్టులు లేకనే అక్రమ రవాణా సాగుతుందా ..?

*మేడారం, ప్రభాతవార్త :*
గంజాయిని గుట్టుగా రవాణా ముఠా గుట్టు రట్టైంది. పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో మూడు వాహనాలలో మూడు రోడ్లు వెంబడి పస్రకు చేసుకున్నట్లు తెలిసింది. అడ్డరోడ్డు బయ్యారం




*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
జనగామ జిల్లాకేంద్రంలో ఉమ్మడి నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ పర్యటన సందర్భంగా మొదటి సమావేశం ఏర్పాటుపట్ల సభకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగు తుందని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈసందర్భంగా శనివారం..

2లో...

# 16న సీఎం కేసీఆర్ సభకు.. ఏర్పాట్లు

- సభాస్థలికి పెద్దఎత్తున ర్యాలీలు

జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, టీఎస్ఆర్‌టీసీ చైర్మన్ ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, రైతుబంధుసమితి రాష్ట్ర అధ్యక్షుడు టి.రాజయ్య హాజరయ్యారు. ఈసందర్భంగా జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ జనగామ పట్టణంలో ఈనెల 16వ తేదీన సీఎం కేసీఆర్ పర్యటన సందర్భంగా జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే సభకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగు తుందని

# బతుకమ్మ వేడుకలు ప్రారంభం

హన్మకొండ ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** ఆలయాలు మహిళలతో కిక్కిరిసి పోయాయి. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. తంగెడు, గులాబి, చామంతి, మల్లె, మందార, బంతి తదితర పూలతో బతుకమ్మలను పేర్చారు. ఈ సంవత్సరం ఆశించిన వర్షాలు కురవకపోవడంతో పూలు కూడా పెద్దగా పూయలేదు. దీంతో మహిళలు పూల కోసం ఇబ్బందులు పడాల్సినపరిస్థితి నెలకొంది. కిలో బంతిపూలు



రూ.100 ధర పలుకుతుంది. అయినప్పటికీ బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో మహిళలు పూలను కొనుగోలు చేసుకొని బతుకమ్మలను పేర్చారు. తంగెడుపువ్వు కూడా సరిగా దొరక్కపోవడంతో ఉన్న పూలతోనే సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. అయినప్పటికీ తెలంగాణ సాంప్రదాయం సాంస్కృుతి ఉట్టిపడే విధంగా బతుకమ్మలను పేర్చి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు ప్రకృతి సౌందర్యాన్ని అద్భుతమైన రంగురంగుల పూలతో కీర్తిస్తూ బతుకమ్మ పండుగను జరుపుకున్నారు.

# పొన్నాలను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించిన మంత్రి కేటీఆర్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

**మొదటి పేజి తరువాయి :** స్పందించారన్నారు. సీఎం కేసీఆర్ సూచన మేరకే వచ్చానని, రేపు సీఎం కేసీఆర్‌ను పొన్నాల కలుస్తారని తెలిపారు. ఈనెల 16న జనగామలో జరిగే బహిరంగ సభలో పార్టీలో చేరాలని కోరినట్లు తెలిపారు. సీఎంను కలిశాక ఆయనే పూర్తి వివరాలు చెబుతారని, బీఆర్ఎస్‌లో పొన్నాల లక్ష్మయ్యకు సముచిత గౌరవం ఇస్తామన్నారు. కాగా, పొన్నాల లక్ష్మయ్యపై పీసీసీ చీఫ్ చేసిన కామెంట్లు బాధాకరం అన్నారు. బలహీనవర్గాల నేత వయసులో పెద్ద అలాంటి నేతపై రేవంత్‌రెడ్డి చేసిన కామెంట్స్‌ను చీదరించ కుంటున్నారని, పార్టీలు మారిన నేతనే నీతులు చెబుతున్నాడని విమ ర్శించారు. నలభై ఏళ్లుగా పనిచేసిన నేతకు ఇలాంటి అవమానాలు జరిగితే ఆ పార్టీలో ఎలా కొనసాగుతారని అన్నారు. పొన్నాలకు పట్టుకుని సచ్చే ముందు అని చిల్లర మాటలు ఎలా మాట్లా డుతారు అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. కేటీఆర్‌తో భేటీ తరువాత పొన్నాల లక్ష్మయ్య మాట్లా డుతూ పీసీసీ చీఫ్‌రేవంత్‌రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ రాజకీయాల్లో పదవులు కో-ఆర్డినేషన్ కోసం మాత్రమేనని, రేవంత్‌లాంటి దౌర్భాగ్యుడి గురించి నేను మాట్లాడనని, కాంగ్రెస్‌పార్టీని రేవంత్‌రెడ్డి లాంటి వారు భ్రష్టుపట్టి స్తున్నా రన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌లోకి వచ్చాక ఆయన ఎమ్మెల్యేగా ఎందుకు గెలువలేదు..? పార్టీలో నేనొక్కడినే ఓటమి పాలయ్యానా..? జానారెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ భార్య ఓడిపోలేదా అని ప్రశ్నించారు. ఈ అవమానాన్ని భరించలేకే పార్టీని వీడినట్లు తెలిపారు. బీఆర్ఎస్‌లో చేరాలని కేటీఆర్ తనను కోరారని, రేపు సీఎం కేసీఆర్‌ను



కలిసిన తరువాత అన్ని వివరాలు చెపుతానని పొన్నాల లక్ష్మయ్య తెలిపారు. ఇదిలా ఉంటే జనగామ బీఆర్ఎస్ టికెట్ పొన్నాలకు ఇవ్వొచ్చని ప్రచారం సాగుతోంది. ఇందులో భాగంగానే బీసీ నాయకుడిని కలిసికట్టుగా పొలిటికల్‌గా చర్చ నడుస్తుంది. పొన్నాల బీసీ నాయకుడు కావడం, పైగా రాజకీయ అనుభవం కలిగిన నేత అయ్యి ఉండడం బీఆర్ఎస్‌కు కలిసొచ్చే అవకాశంగా భావిస్తోంది.

# ఎన్నికల నోడల్ అధికారులు పకడ్బందీగా విధులు నిర్వహించాలి

**-జిల్లా ఎన్నికల అధికారి సిహెచ్.శివలింగయ్య**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



**మొదటి పేజి తరువాయి :** ఎన్నికల నిర్వహణకోసం నియమించిన ప్రత్యేక నోడల్ అధికారులు, సంబంధిత ఎన్నికల బృందాల సిబ్బంది సహాయ ఎన్నికల అధికారిని సుహాసినితో కలిసి ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు సంబంధించి నియమించిన ప్రత్యేక నోడల్ అధికారులకు కేటాయించిన పనులు ఎలాంటి డివియేసన్ లేకుండా పూర్తి చేయాలని, క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసి రోజువారి నివేదికలు పంపాలని ఆదేశించారు. కమిటీల వారిగా ఎన్నికల నిర్వహణకు మ్యాన్ పవర్ మేనేజ్మెంట్, శిక్షణ మేనేజ్మెంట్ మెటీరియల్ మేనేజ్మెంట్, టాన్స్‌పోర్ట్ మేనేజ్మెంట్, కంప్యూటర్లజైషన్ సైబర్ సెక్యూరిటీ ఐటీసిస్టం, స్విఫ్ ఆక్టివిటీస్ ఓటరు అవగాహన, నమోదు కార్యక్రమం లా అండ్ ఆర్డరన, వీఎం సెక్యూరిటీ ప్లాన్, ఈవీఎం మేనేజ్మెంట్, ఎన్నికల నియమావళి, ఎక్స్పెండేచర్ కమిటీ, బ్యాలెట్ పేపర్, పోస్టల్ బ్యాలెట్ ఈటీ పీబీఎస్, మీడియా కమ్యునికేషన్స్ తదితర అంశాలకు సంబంధించి సుదీర్ఘంగా ప్రతీ ఒక్కనోడల్ అధికారితో ఆయన మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి జాప్యం లేకుండా విధులు నిర్వహించాలని, ఏదైనా చిన్నచిన్న సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకరావాల్సిందిగా సూచించారు. ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బందికోసం వసతి, భోజనం తదితర సౌకర్యాలు పరిశీలించి అంచనా వేసుకుని సిద్దంగా ఉండాలని, అట్టి వివరాలను నివేదిక సమర్పించాలని ఆదేశించారు. జిల్లా ఎన్నికల కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్‌రూంలో నిత్యం సిబ్బంది అందుబాటులో ఉంటారని, ఎన్నికలకు సంబంధించి ఏదైనా సమస్య ఉంటే అందులో సంప్రదించాలని ప్రజలు ఆయనను కోరారు. టెలీకాన్ఫరెన్స్‌లో ఎన్నికల నోడల్ అధికారులు సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయ్ రాకెట్
# పోలీసులు గుట్టు రట్టు

మేడారం, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** గంజాయిని గుట్టుగా రవాణా ముఠా గుట్టు రట్టైంది. పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో మూడు వాహనాలలో మూడు రోడ్లు వెంబడి పస్రకు చేసుకున్నట్లు తెలిసింది. అడ్డరోడ్డు బయ్యారం నుండి బీరెల్లి రంగాపురం మీదుగా తాడ్వాయి క్రాస్ నుండి ఒక ముఠా, వాజేడు వెంకటాపురం నుండి ఏటూరునాగారం వై.జంక్షన్ మీదుగా హన్మకొండ హైద్రాబాద్‌కు వెళ్తున్నారు. ఈ క్రమంలో మావోయిస్టుల గాలింపు చర్యల్లో భాగంగా పోలీసులు పస్రలో అడ్డగించారు. వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో అక్కడికి చేరుకున్నారు. అటవీ శాఖ చెక్‌పోస్టులు ఎత్తివేశారు. దీంతో అక్రమ రవాణాకు అడ్డు అదుపు లేకుండా



పోయింది. డీసీయం, బొలోరా, టాటా మ్యాజిక్ వాహనాలను ఆపకుండా నేరుగా అక్కడికి చేరుకున్నారు. కేవలం ఇసుక లారీలను ఆపి రుసుం వసూలు చేస్తున్నారు. ఇదే అదునుగా భావించిన గంజాయి రవాణా దారులు పోలీసులను పసిగట్ట లేక పస్రకు చేరుకున్నారు. ఇక్కడ వాహనాల తనిఖీలో పట్టుబడ్డారు.

**-పోలీసులకు పట్టుబడ్డ గంజాయి దొంగలు**

వాహనాలలో తనిఖీ చేసిన పోలీసులకు గోనె సంచులు, యూరియా బస్తాలు వలెనే ప్లాస్టిక్ డ్రమ్ములు, పెరుగు డబ్బాల వలెనే కనిపించాయి. ఆ బక్కెట్లను తెరిచి చూడగా ఎండిన గంజాయి కనిపించింది. గోనె సంచుల్లో సైతం ఎండిపోయిన గంజాయిని నింపడం చూసిన పోలీసులకు విస్మయం చెందారు. భారీ మొత్తంలో 150 గోనె సంచులను గంజాయి రవాణా అవుతున్న క్రమంలో పోలీసులు ఆశ్చర్య పోయారు. భారీ మొత్తంలో పట్టుపడడం కలకలం రేపింది. రూ.2.5 కోట్ల విలువ గల గంజాయి రవాణా చేయడం ఆశ్చర్యానికి గురి చేసింది. పోలీసులు వాటిని తగలపెట్టారు. గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తులను రిమాండ్ చేసినట్లు తెలిపారు..



# 16న సీఎం కేసీఆర్ సభకు జరుగుతున్న ఏర్పాట్లు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

**మొదటి పేజి తరువాయి :** జనగామ జిల్లాకేంద్రంలో ఉమ్మడి నియోజక వర్గంలో సీఎం కేసీఆర్ పర్యటన సందర్భంగా మొదటి సమావేశం ఏర్పాటుపట్ల సభకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈసందర్భంగా శనివారం జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, టీఎస్ఆర్టీసీ చైర్మన్ ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, రైతుబంధుసమితి రాష్ట్ర అధ్యక్షుడు టి.రాజయ్య హాజరయ్యారు. ఈసందర్భంగా జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ జనగామ పట్టణంలో ఈనెల 16వ తేదీన సీఎం కేసీఆర్ పర్యటన సందర్భంగా జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే సభకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రేపు మ్యానిఫెస్టో విడుదల చేయడం జరుగుతుందని, ఉమ్మడి నియోజకవర్గంలో మొదటి సమావేశం కావడంపట్ల జనగామ నియోజకవర్గం మొత్తం ఉత్సాహంగా రావడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. సీఎం కేసీఆర్ మధ్యాహ్నం 2గంటల వరకు వస్తారని, అప్పటిలోగా నాయకులు, కార్యకర్తలందరూ రావాలని, అంబేద్కర్ విగ్రహం నుంచి అనేక కళారూ పాలతో ర్యాలీగా సభ స్థలికి రావడం జరుగు తుందని, పార్కింగ్‌కోసం, హెలి ప్యాడ్‌కోసం ఏర్పాట్లు చేయడం జరుగు తుందన్నారు. సభలో నలభైవేల మంది కూర్చునే విధంగా కుర్చీలు ఏర్పాటు చేయడం జరిగిందని, వేదికమీద సాయిచందు బృందం,




ఏపూరి సోమన్న బృందం వారి కళారూపాలు ప్రదర్శిస్తారని, వరంగల్‌లో ప్రకాష్‌రెడ్డి పేటలో పెట్టిన సభ ప్రపంచంలోనే అతిపెద్ద సభ అని, ఉమ్మడి జిల్లాలో ఈ సభ చరిత్రలో నిలుస్తుంద న్నారు. ఎన్నికల నియమావళికి సంబంధించి అన్ని అనుమతులు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, రాజయ్య మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చెప్పిన విధంగా మెడికల్ కాలేజీ మాట నిలుపుకున్నారని, పల్లా గెలుపుకోసం సాయశక్తులా పనిచేస్తానని, సభను విజయ వంతం చేయాలని కోరారు. మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ మొదటిసారిగా జనగామ జిల్లా నుంచి బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని, జనగామ చౌరస్తా నుంచి బహిరంగ సభవరకు ఊరేగింపు ఉంటుందని, యువకులు బైక్‌ర్యాలీగా వస్తారని, ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు. ముత్తిరెడ్డి, రాజన్నకు టికెట్ రాకున్నా అందరూ కలిసికట్టుగా వస్తారని అనుకుం టున్నా న్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అట్టర్‌ప్లాప్ అయ్యి ందని, రేవంత్‌రెడ్డి మొదటి నుంచి పైసలకు అమ్ముడు పోయే వ్యక్తి అని విమర్శి ంచారు. సంవత్స రానికి ఒక పార్టీ మారే వాడివని, కొడంగల్‌లో చిత్తుగా ఓడగొట్టారని, కాంగ్రెస్‌పార్టీకి రేవంత్‌రెడ్డిని పెట్టినప్పుడే పడి పోయిందని ఎద్దే వాచేశారు. రాష్ట్రంలో ఉన్న ప్రజలు కాంగ్రెస్‌పార్టీ మాయ మాటలు నమ్మవద్దని తెలిపారు. పొన్నాల లక్ష్మయ్య బీఆర్ఎస్‌లోకి వస్తే ఖచ్చితంగా ఆహ్వాని స్తామ న్నారు. పల్లారాజేశ్వర్‌రెడ్డి కమ్యూనిస్టు భావాలు ఉన్న వ్యక్తి అని, ఆయన పేద ప్రజల కోసం పనిచేసిన వ్యక్తి అని, గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో గెలిచిన పల్లా చాలామందికి తన విద్యాలయాలలో ఫ్రీ సీటు ఇస్తారన్నారు. జనగామకు చాలా లాభం జరుగుతుందని, రేపు జనగామ నియోజకవర్గం నుంచి అధికసంఖ్యలో హాజరై సీఎం సభను దిగ్విజయం చేయాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జెల్లిసిద్దయ్య, పార్టీ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్‌రెడ్డి, జనగామ ఏఎంసీ చైర్మన్ బాల్దె సిద్దిలింగం జనగామ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# తొమ్మిదేండ్లలో ఒక్క డీఎస్సీ వేయని ప్రభుత్వం



**నర్సంపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిదేండ్లలో ఒక్క డీఎస్సీ పరీక్ష కూడా నిర్వహించక పోవడం శోచనీయమని జనసేనా నియోజకవర్గ ఇంచార్జి శివకోటియాదవ్ అన్నారు. జనంతో జనసేన కార్యక్రమంలో భాగంగా ప్రైవేట్ టీచర్ల మద్దతు కోరి సమస్యలు తెలుసుకొని ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు నడుస్తున్నామన్నారు. ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు నడుస్తున్న నియోజక వర్గంలో జనసేన చేసిన ఎన్నో ప్రజాసేవ పోరాట కార్యక్రమాలు చేస్తుందన్నారు. నీళ్ల, నిధులు, నియామకాలు నినాదంతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో వేలల్లో టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నా కానీ తొమ్మిదేండ్ల నుంచి ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక్కడ డీఎస్సీ పరీక్ష కూడా నిర్వహించలేదన్నారు. ప్రైవేటు టీచర్లకు జనసేనా పార్టీ అండగా ఉంటుందన్నారు. కరోనా సమయంలో ప్రైవేట విద్యా సంస్థలు మూతపడితే తక్షణ సాయం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ప్రైవేటు టీచర్ల రాస్తారోకోలకి జనసేనా పార్టీ మద్దతుగా నిలిచి పోరాటం చేసిందన్నారు. ఆర్థికసహాయంతో పాటు బియ్యం పంపిణి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వంగ మధు, ప్రధాన కార్యదర్శి ఓర్సు రాజేందర్, కార్యవర్గ సభ్యులు అందె రంజిత్, బొబ్బ పృథ్వీరాజ్, గద్దల కిరణ్, పోషాల కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# శరన్నవరాత్రుల మహోత్సవానికి ముస్తాబైన జ్ఞాన సరస్వతి ఆలయం

- బాసర తరహాలో పూజా కార్యక్రమాలు
- ఈనెల 20న సామూహిక అక్షరాబ్యాసాలు
- రోజువారిగా అమ్మవారి దివ్యాలంకారాలు

**చొప్పదండి ప్రభాతవార్త:**




చొప్పదండి పట్టణంలో నెలకొన్న జ్ఞాన సరస్వతి ఆలయం శరన్నవరాత్రులకు అంగరంగ వైభవంగా ముస్తాబైంది. ఆలయ విగ్రహ ప్రతిష్ట అయిన తర్వాత మొదటిసారి ఆలయంలో శరన్నవారాత్రుల మహోత్సవాన్ని నిర్వహించేం దుకు ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ ఆలయంలో జ్ఞాన సరస్వతి మాత ప్రధాన ఆలయంగా ఉప ఆలయాలుగా లక్ష్మీదేవి, లలితాదేవిలను నిర్మించగా ఆలయ ప్రాంగాణంలో వినాయక మండపం, పంచముఖ ఆంజనేయస్వామి మండపం, మానసదేవి లను నిర్మించారు. జ్ఞాన సరస్వతి మాత ఈ ప్రదేశంలో స్వయంబుగా నెలకొనడంతో చాలామంది భక్తులకు ఈ ఆలయం కొంగుబంగరంగా నిలుస్తుంది. జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు ఆలయంలో వారి సేవలను అందించడంతోపాటు రాష్ట్రంలోని ప్రధాన ఆలయాలలో కూడా వారి సేవలను అందిస్తున్నారు. శరన్నవరాత్రులలో భాగంగా భాసర దేవాలయంలో ఏ విధంగా పూజ కార్యక్రమాలను నిర్వహిస్తారో అదే తరహాలో ఈ ఆలయంలో పూజ కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆలయ ప్రధాన అర్చకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, శ్రీ బాష్యం నవ్యకుమార్‌లు తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 15న శైలపుత్రి అలంకారం, 16న బ్రహ్మాచారిని అలంకారం, 17న చంద్రగంట అలంకారం, 18న కుష్మాండా అలంకారం, 19న స్కందమాత అలంకారం, 20న కాత్యాయని అలంకారం, 21న కళారాత్రి అలంకారం, 22న మహాగౌరి అలంకారం, 23న సిద్దిదాత్రి అలంకారములతో అమ్మవార్లను అలంకరించి రోజువారి పూజ కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ నెల 20న జ్ఞాన సరస్వతి అమ్మవారి మూల నక్షత్రం ఉన్నందున సామూహిక అక్షరాభ్యాసాలను నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్రం నలుమూలల నుండి సామూహిక అక్షరాబ్యాసాలకు భక్తులు తరలిరావాలని కోరారు. నవరాత్రులలో భాగంగా రోజు సాయంత్రం పూజ కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందిస్తామని తెలిపారు.

# అసంపూర్తిగా ఉన్నటువంటి రోడ్డును తక్షణమే పూర్తి చేయాలి

- రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేసిన గ్రామస్తులు

**చొప్పదండి ప్రభాతవార్త:**

మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామ ప్రజలు ఉదయం 7 గంటల నుండి 12 గంటల వరకు రోడ్డుపై ధర్నా నిర్వహించారు. స్థానిక ఎంపిటిసి బత్తుల లక్ష్మినారాయణ హాజరై మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల క్రితం చొప్పదండి మండలం నుండి రామడుగు మండల వరకు డాంబర్ రోడ్డు మంజూరైనది ఐదు సంవత్సరాల నుండి కొంతమేరకు పూర్తి చేసి మద్యలో గుమ్లాపూర్ గ్రామంలో పూర్తికాక అసంపూర్తిగా మద్యలోనే వదలి వేశారని అన్నారు. అలా చేయడంతో కంకర దుమ్ము చుట్టు పక్కల జీవిస్తున్న ప్రజలు నానా ఇబ్బందులు పాడుతున్నారనిఅన్నారు. కొంతమందికి ఊపిరి తిత్తులు, మూత్రపిండాల వ్యాదులతో బాదపడు తున్నారనిఅన్నారు. తరుచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఈ సమస్యపై గతంలో ఎమ్మెల్యేకు ప్రభుత్వానికి ఎన్ని సార్లు మొరపెట్టుకున్న ఇంతవరకు పూర్తి కాకపోవడం చాలా బాధకరమని అన్నారు. తక్షణమే స్పందించి రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల లక్ష్మయ్య, కాసేవేని కొమురయ్య, శ్రీనివాస్, మండల తిరుపతి, గడుగు రాజనర్సు, పొలసాని సత్యం రావు, గండికోట నవీన్, బాలరాజు పాల్గోన్నారు.



## నేరాలు-దారుణాలు

### రోడ్డు ప్రమాదంలో యువ వైద్యుడు మృతి

**నర్సంపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త**



రోడ్డు ప్రమాదంలో ఓ యువ వైద్యుడు మృతి చెందిన సంఘటన నర్సంపేట పట్టణం నెక్కొండ రోడ్డు కాకతీయనగర్ సమీపంలో శనివారం చోటుచేసుకుంది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మండలంలోని మహేశ్వరం గ్రామానికి చెందిన మాదిరెడ్డి మణిదీప్(30) పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఫిజియోథెరఫిస్టు వైద్యునిగా పనిచేస్తున్నారు. చెన్నారావుపేట మండలం కోనాపురం గ్రామంలో ఓ పేషెంట్‌కు వైద్యం చేసి టూవిలర్‌పై నర్సంపేటకు తిరిగి వస్తుండగా నర్సంపేట నుంచి నెక్కొండ వైపు వెళుతున్న కారు డీకొట్టింది. దీంతో మణిదీప్ అక్కడికక్కడే మృతిచెందాడు. ఎంతో భవిష్యత్తు ఉన్న మణిదీప్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో మహేశ్వరం గ్రామంలోని కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు విషాదంలో మునిగిపోయారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు నర్సంపేట పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

### ఘనంగా ఎంగిళిపూల బతుకమ్మ వేడుకలు

**చొప్పదండి ప్రభాతవార్త:**

చొప్పదండి పట్టణంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఎంగిళిపూల బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యుల ఆద్వర్యంలో ఉదయం ఎంగిళిపూల బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనాధిగా సంప్రదాయ బద్దంగా వస్తున్న బతుకమ్మ పాటలను పాడి బతుకమ్మ చరిత్రను చాటారు. అనంతరం అలయ అర్చకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, శ్రీబాష్యం నవ్యకుమార్‌లు తీర్థ ప్రసాదాలు భక్తులకు అందించారు.

### ఘనంగా కల్లెం మల్లారెడ్డి 17వ వర్దంతి



**చొప్పదండి ప్రభాతవార్త:**

పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘం ఆద్వర్యంలో కల్లెం మల్లారెడ్డి 17వ వర్దంతిని వెల్మ మల్లారెడ్డి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో అద్యక్షులు వెల్మ మల్లారెడ్డి హజరై మాట్లాడుతూ స్వర్గీయ మల్లారెడ్డి 1952 సంవత్సరంలో 10 మంది సభ్యులతో తలా ఒక 10 రూపాయల వాటాదనంతో సంఘాన్ని ఏర్పాటు చేసి ఎంతో నీతి నిజాయితీలతో రైతులకు సేవలందించి ప్రస్తుతం 9 గ్రామాల్లో వేల మందికి సేవలు అందుతున్నాయంటే సంఘం అనే బీజాన్ని నాటిన కల్లెం మల్లారెడ్డి దీనికి కారణమని అన్నారు. వర్దంతి సందర్బంగా కొల్పోయిన అనాధ బాలుడు కొమ్ము నవదీప్‌కు సంఘం తరుఫున ఐదువేల రూపాయలను ఆర్థిక సహాయం అందించారు. మల్లారెడ్డి కుమారులు రెండువేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో 2021-22 సంవత్సరంలో చేసిన కృషి ఫలితంగా నావ్‌స్కాబ్ ప్రథమ బహుమతి వచ్చినందున పాలక వర్గం సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షులు ముద్దం మహేష్ గౌడ్, డైరెక్టర్లు గుర్రం ఆనందరెడ్డి, లంలబు రాజిరెడ్డి, కల్లెం లక్ష్మారెడ్డి, మంగళరాపు మల్లారెడ్డి, సత్తు నర్సయ్య, కొన్న తిరుపతిరెడ్డి, బండారి కొమురయ్య, రెవెల్లి బాలయ్య, దుర్గం పద్మ, మాజీ డైరెక్టర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, సిఇఒ కల్లెం తిరుపతిరెడ్డి, కుటుంబ సభ్యులు కల్లెం ప్రభాకర్ రెడ్డి, కల్లెం సుభాష్ రెడ్డి, కల్లెం సంజీవరెడ్డి, సోమ మల్లారెడ్డి, సిబ్బంది, సంఘ సభ్యులు రైతులు పాల్గోన్నారు.

# పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ..

**-మారుమూల రెడ్డిపల్లి గ్రామంలో కాంగ్రెస్ విస్తృత ప్రచారం**

**-గడపగడపకు కాంగ్రెస్ 6గ్యారంటీల విస్తృత ప్రచారం**

**మహముత్తారం, అక్టోబర్ 14, ప్రభాతవార్త**

ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మహముత్తారం మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో ప్రజలకు తెలంగాణ కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాల గురించి గడపగడపకు తిరుగుతూ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆదివారం వివరించారు. తెలంగాణలో బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని అన్నారు. రాపల్లికోట గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ సభలో ప్రకటించిన పథకాల గ్యారెంటీ కార్డులను పంపిణీ చేస్తూ ప్రజలకు వివరించారు. రాష్ట్రంలోని పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వంద రోజుల్లో గ్యారెంటీ కార్డులో చెప్పిన ప్రకారంగా హామీలు అన్ని అమలు చేస్తుందని చెప్పడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పక్కల సడవలి, పిసిసి సభ్యుడు బెల్లంకొండ కిష్టయ్య, జడ్పీటీసీ లింగమల్ల శారధ-దుర్గయ్య, ఎంపిపి రత్నం సుబద్ర-సడవలి, మాజీ జడ్పీటీసీ మడిపల్లి సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశీరాజ్, మండల ఉపాధ్యక్షుడు రామోజీ, మండల ప్రధాన కార్యదర్శి అట్టెం రమేష్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కొండగోర్ల అశోక్ , రెడ్డిపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు తోలం నగేష్, గ్రామశాఖ మహిళ అధ్యక్షురాలు బండం కమల, సీనీయర్ నాయకులు నూకల రవి, కనుకునూరు ఎంపిటీసీ వెంకటేష్, నాయకులు ఆత్కూరి పోచయ్య, సకినాల రాజయ్య, పాగే రాజయ్య, వావిళ్ల రవీందర్, పంగ దేవేందర్, సగులం నరసింహా, హట్కర్ రమేష్, భూక్య కమలేష్, జరుపుల రాజేష్, అమిలి కిష్టయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## చారిత్రక ప్రదేశాలను తిరిగిన ములుగుపల్లి హైస్కూల్ విద్యార్థులు

**-సూర్య కిరణ్ వేల్ఫేర్ సోసైటీకి కృతజ్ఞతలు తెలిపిన హెడ్మాస్టర్ సంజీవరెడ్డి**




**మహముత్తారం, అక్టోబర్ 14, ప్రభాతవార్త**

సూర్య కిరణ్ వేల్ఫేర్ సోసైటీ హన్మకొండ తూడి విద్యాసాగర్ రెడ్డి, చందన్ రెడ్డి, సతీష్ రెడ్డిలు మహముత్తారం మండలంలోని ములుగుపల్లి హైస్కూల్ నుండి 8, 9, 10వ తరగతికి చెందిన సుమారు 50మంది విద్యార్థినీ, విద్యార్థులను ఇన్స్ ఫైర్ ఇండస్ట్రీయల్ టూర్‌లో భాగంగా రెండు రోజుల పాటు విద్యార్థుల యొక్క మొత్తం ఖర్చు సుమారుగా 1,50,000/- బరిస్తూ హన్మకొండలోని కొన్ని చారిత్రాత్మక ప్రదేశాలతో పాటు, యాదాద్రి దేవాలయం, హైదరాబాద్‌లోని గోల్కొండ్ కోట, సాలర్‌జంగ్ మ్యూజియం, బిర్లా మందిర్ లాంటి చారిత్రక ప్రదేశాలను చూపెడుతూ రెండు రోజులు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకున్నారు. ఈసందర్భంగా హైస్కూల్ హెడ్మాస్టర్ సంజీవరెడ్డి సూర్య కిరణ్ వేల్ఫేర్ సోసైటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## చిన్నారికి ఆర్థిక సహాయం

**-దాతలకు రుణపడి ఉంటాం : అబ్బు సతీష్**



**కన్నాయిగూడెం ప్రభాతవార్త:**

కన్నాయిగూడెం మండలం ఎటూరు గ్రామంకు చెందిన గావిడి నాగబాబు కుమారుడు ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్‌తో వరంగల్ డాల్ఫిన్ హాస్పిటల్ ఐసియులో చికిత్స పొందుతున్నాడు. నిరుపేద కుటుంబమైన నాగబాబుకు కుమారుడి చికిత్స నిమిత్తం ముప్పనపల్లి సహాయ నిధి అధ్యక్షులు అబ్బు సతీష్ స్పందించి దాతల సహాయంతో శనివారం హన్మకొండలోని డాల్ఫిన్ హాస్పిటల్ చిన్నారిని పరామర్శించి రూ.20వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సహాయ నిధి సభ్యులు ఎండి.ఫైజోద్దీన్, వనం ప్రకాష్, ఏండి.ఏజాజ్, అక్కినపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ జిల్లా కమిటీ సమావేశం

**ఉమ్మడి రిజర్వేషన్ తో నష్టపోతున్న ఎస్సీలు**

**ఎంఎస్‌పి జిల్లా ఇంచార్జీ గుగ్గిళ్ల పీరయ్య మాదిగ**

**ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పి.కరుణాకర్ మాదిగ**



**ములుగు, అక్టోబర్ 14, ప్రభాతవార్త :**

ఎమా మ్రీ ్పఎస్, ఎంఎస్‌పీ జిల్లా కమిటీ సమావేశం జిల్లా కన్వీనర్ పుల్లూరు కన్వీనర్ అధ్యక్షతన ములుగు జిల్లా కేంద్రంలో శనివారం జరిగింది. మంద కృష్ణ మాదిగ చేపడుతున్న విశ్వరూప మహా పాదయాత్రకు మద్దతుగా జిల్లాలో పాదయాత్ర చేయాలని కమిటీ నిర్ణయించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఎస్‌పి, ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా ఇంచార్జీ గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ హాజరై మాట్లాడుతూ ఉమ్మడి రిజర్వేషన్ కారణంగా ఎసీ ్సలు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. దశబ్దాల కారణంగా విద్యా, ఉద్యోగ, సంక్షేమ, రాజకీయ, రంగాల్లో మాదిగలు, మాదిగ ఉపకులాలు నష్టపోతున్నారని, దీనిని అధిగమించేందుకు మంద కృష్ణ మాదిగ 29 ఏళ్లుగా ఉద్యమిస్తూనే ఉందని తెలిపారు. 2000 నుండి 2004 సంవత్సరం నవంబర్ 5న వర్గీకరణ అమలు జరిగిందని, దీనితో 5 సంవత్సరాల కాలంలో మాదిగ, మాదిగ ఉపకులాల విద్యార్థులకు విద్యా రంగంలో ఉన్నత విద్యా అవకాశాలు, ఉద్యోగ అవకాశాలు సాధించి పెట్టిందని, కొందరు మాల సోదరులు సుప్రీం కోర్టు ద్వారా ఎస్సీ వర్గీకరణను అడ్డుకున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకర్, నెమలి నర్సయ్య మాదిగ, వావిలాల స్వామి మాదిగ, వెంపల్లి మహేష్ మాదిగ, పడిదెల సతీష్, వాసంపల్లి సతీష్, కల్వాల భద్రయ్య, గోసంగి దుర్గారావు, మబ్బు సురేష్, రవి పాల్గొన్నారు.

## వరంగల్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూను

**మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ గౌస్ ఆలం**



**ములుగు, అక్టోబర్ 14, ప్రభాతవార్త :**

ఎన్నికల కమీషన్ ఉత్తర్వుల మేరకు వరంగల్ పోలీస్ కమీషనరేట్ కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అంబర్ కిశోర్ ఝూను శుక్రవారం ములుగు ఎసీ ్ప గౌస్ ఆలం మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఎస్పీతో పాటు ఓఎస్‌డి అశోక్ కుమార్, ఏఎస్‌పి సిరిశెట్టి సంకీర్తన్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# కాటారం వార్త

## ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు

**-ఆకట్టుకున్న మహిళల ఆటపాటలు**



కాటారం, అక్టోబర్ 14, ప్రభాతవార్త

సంస్కృతీ సాంప్రదాయాలను చాటుకునే బతుకమ్మ సంబరాలు ఎంగిలి పూల బతుకమ్మతో ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. కాటారం మండలంలో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. తీరొక్క పూలను సేకరించి వాటిని ఒక చోట పేర్చి పూజలు నిర్వహించారు. తొలిరోజు ఆడపడుచులు ఆనందంతో గౌరమ్మను ఎంగిలిపైల బతుకమ్మగా కొలిచారు. అనంతరం ప్రతి గ్రామంలో బతుకమ్మ పండుగకు ఏర్పాటు చేసిన స్థలంలో తీసుకొని వెళ్లి బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. మహిళలు, చిన్నారులు అందరూ కలిసి బతుకమ్మ చుట్టూ తిరుగుతూ ఆడుతూ పాడుతూ నృత్యం చేశారు. కాటారం మండలకేంద్రంలోని అంగడి బజార్, ముదిరాజ్ కమ్యూనిటీ హాల్, ఆదర్శనగర్, చింతకాని క్రాస్ రోడ్‌లోని గణేష్ నగర్‌లో మహిళల బుతకమ్మ సంబరాలు చూపరులను ఆకట్టుకున్నాయి.

## హిజ్రాలకు నిత్యావసర సరుకుల అందజేత




**కాటారం, అక్టోబర్ 14, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలోని ఆదర్శనగర్‌కు చెందిన ఎడ్ల సతీష్ తండ్రి ఎడ్ల సమ్మయ్య జ్ఞాపకార్థంగా మండలంలోని హిజ్రాలకు 50కిలోల బియ్యం, నిత్యావసర సరుకులను దానంగా ఆదివారం అందజేశారు. ఈసందర్భగా హిజ్రాలు రూప, గౌరి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు. ఈకార్యక్రమంలో ఎడ్ల సతీష్, ఆత్మకూరి కుమార్, కొట్టె నరేష్, గగణ్ నారంగ్ తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూతో భాస్కర్ నాయక్ మృతి

**మహముత్తారం, అక్టోబర్ 14, ప్రభాతవార్త**



డెంగ్యూతో యువకుడు మృతి చెందిన సంఘటన మహముత్తారం మండలకేంద్రంలో చోటుచేసుకుంది. మండలకేంద్రానికి చెందిన అజ్మీరా భాస్కర్ నాయక్(33) అనే వ్యక్తి గత కొన్ని రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతున్నట్లు తెలిపారు. అనంతరం డెంగ్యూ నిర్ధారణ కావడంతో హైదరాబాద్‌లోని యశోధ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నట్లు తెలిపారు. భాస్కర్ నాయక్ మృతితో ఆకుటుంబంలో తీవ్ర రోదనలు మిన్నంటాయి.

## ఉత్సాహంగా కొనసాగుతున్న

# జోనల్ స్థాయి క్రీడా పోటీలు

**పర్వతగిరి, అక్టోబర్ 14, ప్రభాతవార్త**

పర్వతగిరిలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో నిర్వహిస్తున్న 7వ స్థాయి జోనల్ క్రీడా పోటీలు శుక్రవారం నుండి ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. ఇందలో భాగంగా కబడ్డీ, ఖోఖో, వాలిబాల్, హ్యాండ్‌బాల్, టెన్నికాయిట్, చెస్, క్యామ్, ఆర్చరీ, హాకీ, బాక్సింగ్, రెజ్లింగ్, బ్యాట్మెంటన్, రగ్బి, అథ్లెటిక్స్ పోటీలకు వరంగల్‌తో పాటు, కరీంనగర్, జయశంకం భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, జిల్లాలో నుండి 15 పాఠశాల, కళాశాలలోని 550 మంది బాలికా క్రీడాకారులు పాల్గొంటు నట్లు క్రీడల ఇంచార్జి ఎం.రమణ తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గురుకుల అధికారి మాధవిదేవి, పర్యవేక్షణాధికారి డిఎస్, వెంకన్న, ప్రాంతీయ సమన్వయ అధికారి డీ.మాధవిలతలు పాల్గొన్నారు.






## అక్రమ సామాగ్రిని పట్టుకున్న పోలీసులు



**పర్వతగిరి, అక్టోబర్ 14, ప్రభాతవార్త**

మండలంలోని సోమారం గ్రామంలో ఓటర్లను ప్రలోబాలకు గురి చేయడానికి గ్రామ సర్పంచ్ రాపాక రేణుక, నాగయ్య ఇంట్లో వాటర్ బాటిల్స్ లంచ్ బాక్స్‌లకు సంబందించి బ్యాగ్స్‌లు నిల్వ చేశారని విశ్వసనీయ సమాచార ప్రకారం ఎన్నికల స్పెషల్ ప్లయింగ్ స్కాడ్ అధికారులు శుక్రవారం రాత్రి దాడులు నిర్వహించి టిఆర్ఎస్ పార్టీకి చెందిన 180 వాటర్ బాటిల్స్, 280 బ్యాగ్స్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు స్క్వాడ్ ఆఫీసర్ బాబురావు తెలిపారు. పార్టీకి సంబందించి వస్తువులు ఎవరైనా సర్వే ఇండ్లలో నిల్వ ఉంచుకుంటే ఎలక్షన్ కోడ్‌కు సంబందించి కేసులు నమోదు చేస్తామని ఆయన తెలిపారు.

# బిఆర్ఎస్‌లో యువతకు ప్రాధాన్యం

**- వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మి నరసింహ రావు**

**రుద్రంగి, ప్రభాత వార్త:**

బిఆర్ఎస్ పార్టీలోనే యువతకు అధిక ప్రాధాన్యత లభిస్తుందని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మి నరసింహ రావు అన్నారు. శనివారం వేములవాడలోని తన నివాసంలో జడ్పిటిసి గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం, నాయకుల సమక్షంలో మండల యువకులు చందుర్తి మధు, పెద్ది సాయి కుమార్, సిరికొండ యోన, గడ్డం చందు, కాసోజి అరుణ్, పల్లికొండ లక్ష్మణ్, తోకల నాగరాజు, దేశవేణి మనోజ్, దేశవేణి మధులను బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మి నరసింహ రావు గులాబీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఏదో ఒక రూపంలో ప్రతి ఇంటికి చేరుతున్నాయని అన్నారు. సిఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువకులు పార్టీలో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని, పార్టీ కోసం ఒకరికొకరు కలుపుకుని పని చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను మెచ్చి బిఆర్ఎస్‌లో చేరుతున్నామని, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మి నరసింహ రావు ను భారీ మెజార్టీతో



గెలిపించుకుంటామని యువకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంచె రాజేశం, దయ్యాల కమలాకర్, చెప్యాల గణేష్, మాడిశెట్టి ఆనందం, కాదాసు లక్ష్మణ్, గెంటె ప్రశాంత్, సావణపల్లి నారాయణ, పాల నర్సయ్యలతో పాటు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీలో ఎంపికైన మల్యాల అగ్ని వీరులకు సన్మానం

**మల్యాల, ప్రభాత వార్త:**



అగ్నిపత్ 2023 ద్వారా ఆర్మీలో ఎంపికైన మల్యాల మండలానికి చెందిన ఆరుగురు యువకులను శనివారం తెలంగాణ రాష్ట్ర యువత చైతన్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. మల్యాల మండల కేంద్రానికి చెందిన కీసరి గణేష్ (ఆర్మీ) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 6 నెలలు శిక్షణ ముగించుకుని విధుల్లో చేరడానికి ఉత్తర్వులు అందుకున్న మేకల గవాస్కం (తాటిపల్లి), పల్లవేని రంజీత్ కుమార్(సర్వపూర్), జాల మహేష్ (మద్దుట్ల) లతో పాటు ఇటీవల అగ్నిపత్ లో ఎంపికైన సుద్దాల శ్రీధర్ (మల్యాల), ఏనుగందుల గగన్ ( తాటిపల్లి) మేకల అనిల్ (తకలపల్లి) అగ్నివీరులను తెలంగాణ యువ చైతన్య ఫౌండేషన్ మండల అధ్యక్షులు కీసరి గణేష్ అభినందించి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా అగ్నివీరులు మాట్లాడుతూ... దేశ సేవ కోసం అగ్నిపత్ లో చేరామని, దేశానికి సేవ చేయడం చాలా అదృష్టమని అన్నారు. కాగా ఆర్మీలో ఇప్పటికే విధులు నిర్వహిస్తున్న కీసరి గణేష్ అగ్నిపత్ లో చేరేందుకు కృషి చేయడం హర్షనీయమని అన్నారు. కాగా యువత చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా యువకులు దేశ సేవ చేయడానికి ఆర్మీలో చేరాలని, ఇప్పటికే మల్యాల మండలంలో 33 మంది యువకులు సైన్యంలో విధులు నిర్వహిస్తున్నారని ఫౌండేషన్ అధ్యక్షులు కీసరి గణేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జిల్లా ఉపాధ్యక్షులు బొజ్జ నర్సయ్య, మేదరి లవన్, జవాజి రాజ్ కుమార్, కరబూజ నర్సయ్య, కొత్తపల్లి ప్రశాంత్, మల్యాల శ్రీను, నీలం రవి, బండారి దేవరాజు, గడుగు గంగ నర్సయ్య, కొమురయ్య, మల్యాల శ్రీను పాల్గొన్నారు.

## ఎబిబిఎస్ విద్యార్థికి 60 వేల ఆర్థిక సహాయం



**రాయపర్తి, అక్టోబర్ 14, ప్రభాతవార్త**

మండలంలోని మైలారం గ్రామానికి చెందిన శివరాత్రి బుచ్చయ్య యాకమ్మ దంపతులు కుమారుడు శివరాత్రి రాజు హైదరాబాద్‌లో ఎంబిబిఎస్ రెండవ సంవత్సరం చదువుతుండగా రెండవ సంవత్సరం ఫీజుకు అయ్యే ఖర్చు 60 వేల రూపాయలను పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, శనివారం విద్యార్థికి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తెస్తూ సమాజం కోసం నిరంతరం కృషి చేయాలని ఆమె ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఉల్లెంగుల యాదగిరి సిరికొండ కృష్ణారెడ్డి, వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గబ్బెట బాబు, నాయకులు ఉల్లెంగుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓదెల మండలంలో ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు



**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతిని ధులు, మహిళలు పాల్గొన్నారు.

# యువత ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వం

**నల్లబెల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త**

నిరుద్యోగ యువత ప్రాణాలతో ముఖ్యమంత్రి కేసిఆర్. బిఆర్ఎస్ ప్రభుత్వం చెలగాటమాడుతు ందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. టీఎస్పీ ఎస్ నోటిఫికేషన్ రద్దు కావడంతో మనస్థాపానికి గురై దుగ్గొండి మండలం బిక్కాజిపల్లి గ్రామానికి చెందిన మర్రి ప్రవళిక ఆత్మహత్యకు పాల్పడిందని ఈ ఆత్మహత్య కేసిఆర్ ప్రభుత్వ హత్య అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ శ్రేణులు ముఖ్యమంత్రి కేసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ప్రవళిక ఆత్మశాంతించాలంటే ఇలాంటి హత్యలు ముందు జరగకుండా ఉండా లని ఈ దివాలకోరు ప్రభుత్వాన్ని ప్రజాప్రతి నిధులను ఓట్లడుకోవడానికి గ్రామాల్లోనికి రాకుండా తరిమికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. నిధులు, నియామకాలు, నీళ్ల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత తొమ్మిది సంవత్సరాలుగా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన కరువవ్వడంతో పాటు రాష్ట్రాన్ని కేసిఆర్ ప్రభుత్వం లక్షల కోట్లతో అప్పుల పాలు చేసిందని ఆయన దుయ్యబ ట్టారు. కేసిఆర్ కుటుంబానికే కొలువులు వచ్చాయే తప్పా రాష్ట్ర ప్రజలకు ఒరిగిందేమి లేదని ఆయన పర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే నిరుద్యోగులకు ఉపాధి కల్పించే భరోసా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారు శేఖర్‌గౌడ్, మండ ఉపాధ్యడు పెంతల కొమరారెడ్డి, క్లస్టర్ ఇంచార్జిలు మాలోతు



చరణ్‌సింగ్, మామిళ్ళ రాజిరెడ్డి, మండల కార్యదర్శిఉలు మామిండ్ల కొమురయ్య, జెట్టి రామ్మూర్తి, దుంపల ఇంద్రారెడ్డి, బత్తిని మల్లయ్య, కిసాన్ సెలన మండల అధ్యక్షులు ఏడాకుల సంపత్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుషోత్తమ సురేష్, ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధయక్షుడు బేతి భరత్, బాహుసింగ్, సుధాకర్, రమేష్, కోటి, మహేష్, పోశాను సంపత్‌రెడ్డి, తిరుపతి, పైడి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంతోనే అందరికి సమన్యాయం


**-మాజీ ఎమ్మెల్యే దొంతి**

**నల్లబెల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త**



ఇటు దేశంలో అటు రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంతోనే అందరికీ సమన్యాయం జరుగుతు ందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి సభ్యుడు దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని అర్షణపల్లి గ్రామానికి చెందిన సుమారు 100 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి దొంతి సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిది సంవత్సరాలుగా పరిపాలన కొసాగిస్తున్న బిఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కేసిఆర్ యువతకు ఉపాధి కల్పించే విషయంలో పూర్తిగా విఫలమయ్యారని ఉపాధి కల్పన జరుగుతుందో ఏమో అని ఆశపడిన యువత ఆత్మహత్యల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాభోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని తెలంగాణ తల్లి సోనియమ్మ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేయడం ఖాయమన్నారు. ఇది గమణించిన యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్తోనే సమన్యాయం అని భావించి వివిధ పార్టీల నుండి కానంరగెస్ పార్టీలో చేరుతున్నారని ఆయన పేర్కొన్నారు. వంద కుటుంబాలతో పాటు రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పొలుదాసరి రమేష్, వార్డు సభ్యుడు విక్కనూరి మౌనిక సుమన్, గాజర్ల అనూష అశోక్, కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు ఎన్ఎస్‌విఐ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వానికి మూల్యం తప్పదు



**చెన్నారావుపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త**

నిరుద్యోగ యువకులను మోసం చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ అన్నారు. చెన్నారావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గోపాల్‌నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా చనిపోయిన దుగ్గొండి మండలం బిక్కాజిపల్లి గ్రామానికి చెందిన మర్రి ప్రవళిక మరణం ముమ్మాటికి ప్రభుత్వ హత్యే అని అన్నారు. ఆమె కుటుంబానికి 50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటిచాలని కాంగ్రెస్ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నోటిఫికేషన్ల రద్దు పేరుతో పేపర్ లీకేజీల పేరుతో నిరుద్యోగ యువకులను దారుణంగా మోసం చేస్తున్న ఈ అధికార పార్టీ బిఆర్ఎస్ అని తెలంగాణ రాష్ట్రం నుండి తరిమికొట్టాలని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే యువకులందరికీ ఉద్యోగాలు వస్తాయని కొంత మంది విద్యార్థులు బలిదానాలు చేసుకొని తెలంగాణ రాష్ట్రాన్ని సాదిస్తే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ దొంగల ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించకపోగా వారి ప్రాణాలు తీసుకునే స్థాయికి ఈ ప్రభుత్వం దిగజారిందని అన్నారు. కేసిఆర్ ఇచ్చిన ఈ ఒక్క హామి నెరవేరలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మండల ఉపాధ్యక్షులు ననెనబోయిన రమేష్‌యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్, మాజీ ఎంపిటిసి బిళ్ల ఇంద్రసేనారెడ్డి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు అమీరోద్దిన్, అక్కల్‌చెడ గ్రామ సర్పంచ్ తూటి పావని రమేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, అక్కల్‌చెడ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశేరు రాజేందర్, నాయకులు బొంత సారయ్య, బుగిగె శ్రీనివాస్, చెవ్వ వెంకన్న, బక్కన్న, జైపాల్‌రెడ్డి, పుల్లారెడ్డి, వార్డు సభ్యులు అశోక్, యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు లక్క రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మహాకాలుడిగా పరమశివుడు

**నల్లబెల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త**



శనివారం మహాలయ అమావాస్య సందర్భంగా పరమశివుడు భూతనాథుడిగా మహాకాలుడిగా భక్తులకు దర్శనమిచ్చారు. మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వరస్వామి దేవాలయంలో కొలువైయున్న శివలింగానికి మహాలయ అమావాస్య సందర్భంగా పురోహితులు శ్రీనివాస్‌శర్మ మహాకాలుడిగా ఆలంకరణ చేసి తీర్చిదిద్దడంతో ప్రత్యేక అలంకరణతో భక్తులకు పరామశివుడు దర్శనమిచ్చాడు. అనంతరం ప్రత్యేక పూజలు అభిషేకాలు అఖండ హారతి ప్రసాద వితరణ నిర్వహించినట్లు శ్రీనివాస్‌శర్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులతో పాటు సమీప గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ మండల యూత్ కమిటీ ఎన్నిక

**నల్లబెల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త**



నల్లబెల్లి మండల బిఆర్ఎస్ యూత్ కమిటీ అధ్యక్షునిగా శనిగరం గ్రామానికి చెందిన డ్యాగల రాజేష్(కృష్ణ)ను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు పార్టీ మండల కన్వీనర్ ఉడుగుల ప్రవీణ్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశానుసారం పార్టీ అనుబంధ సంస్థలైన బిఆర్ఎస్ యూత్ కమిటిని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఇందులో అధ్యక్షునిగా రాజేష్, ఉపాధ్యక్షులుగా అనిశెట్టి వినోద్, కొలిపార రంజిత్, ప్రధాన కార్యదర్శిగా గన్నారపు అఖిల్, ప్రచార కార్యదర్శిగా ఊరాటి సాయిరాజులతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి బానోతు సారంగపాణి, కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, పిఏసీఎస్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, నర్సంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలెపు నాగేశ్వరరావు, వైస్ ఎంపిపి శ్రీనివాస్‌గుప్తా, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి, క్లస్టర్ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.




## ప్రవళికది ఆత్మహత్య కాదు ప్రభుత్వ హత్యనే



**నర్సంపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త**

నిరుద్యోగ పేద విద్యార్థిని ప్రవళికది ముమ్మాటికి ప్రభుత్వ హత్యనే అని అది ఆత్మహత్య కాదు అని సిపిఐఎంఎల్ రాష్ట్ర నాయకులు మోడెం మల్లేషం అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని అశోక్‌నగర్ బృందావన్ హాస్టల్‌లో నిరుద్యోగ విద్యార్థినీ ప్రవళిక మృతి, ప్రవళికస్వగ్రామమైన దుగ్గొండి మండలం బిక్కాజిపల్లి గ్రామానికి సిపిఐఎంఎల్ ప్రతినిధి బృందం వెళ్లి ప్రవళిక మృతదేహంపై పూలు చల్లి నివాళ్లర్పించారు. వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొమ్మిదేండ్ల బిఆర్ఎస్ పాలనలో నిరుద్యోగ విద్యార్థులకు ఒరిగిందేమి లేదు ఆత్మహత్యలు తప్పా అన్నారు. కోటి కళలతో సాధించుకున్న తెలంగాణలో కేవలం తెలంగాణ సెంటిమెంట్‌తో కల్వకుంట్ల కుటుంబం మాత్రమే లబ్ధిపొందిందన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఉద్యోగ నోటిఫికేషన్లు వేయడంతో పాటు ప్రవళిక కుటుంబానికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కామ్రేడ్ శివరాత్రి కుమారస్వావి పాల్గొన్నారు.

## మాజీఎమ్మెల్యేల గృహ నిర్బంధం

### ప్రభుత్వ తీరుపై మండిపడుతున్న నాయకులు



**నర్సంపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త**

దుగ్గొండి మండలం బిక్కాజిపల్లి గ్రామానికి చెందిన విద్యార్థిని ప్రవళిక మృతి కారణంగా ఆ గ్రామంలో ఉద్రిక్తత చోటుచేసుకుంటుందనే ముందస్తు జాగ్రత్తతో జిల్లా పోలసులు నర్సంపేట మాజీ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి, రేవూరి ప్రకాష్‌రెడ్డిలను హన్మకొండలోని వారి ఇండ్లలోనే గృహ నిర్భందం చేశారు. బిక్కాజిపల్లి గ్రామంలో ప్రవళిక దహన సంస్కారాలు పూర్తయ్యేంత వరకు పోలీసులు వారిని బయటికి రాకుండా అడ్డుకున్నారు. మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఇంటిలోనుంచి బయటకు రాకుండా సుబేదారి పోలీసులు కాపలకాశారు. అదేవిధంగా హన్మకొండలోని వికాస్‌నగర్‌లో ఉంటున్న రేవూరి ప్రకాష్‌రెడ్డిని సైతం ఇంటి నుండి బయటికి వెళ్లకుండా చేశారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్భంద విధానాలు సరికాదని ప్రవళికది ఆత్మహత్య కాదని హత్యే అని అన్నార. గ్రూప్-2 వాయిదాతో మనసు కళత చెందిన ప్రవళిక ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. నిరుద్యోగుల జీవితాలతో చలగాటం ఆడుతున్న రాష్ట్ర ప్రభుత్వం టిఎస్పీఎస్సీ బోర్డు వైఫల్యం వల్ల రాష్ట్రంలోని ఎంతో మంది నిరుద్యోగ విద్యార్థుల జీవితాలు నాశనం అవుతున్నాయన్నారు. ప్రవళిక కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించి వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# ములుగు వార్త

## చింతా పరమాత్మ కుటుంబాన్ని పరామర్శించిన. బిజేపీ నాయకులు



మంగపేట అక్టోబర్14, ప్రభాతవార్త

మంగపేట మండలంలోని కమలాపురం గ్రామంలో ఇటీవలె మృతి చెందిన చింతా అక్కమ్మ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను, సీనియర్ నాయకులు చింతా పరమాత్మ సోదరులను కలిసి వారిని పరామర్శించారు. ధైర్యాన్ని చెప్పారు గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి క్రిష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు భూక్య జవహర్‌లాల్ హాజరయ్యారు. వారి వెంట మండల బిజేపీ అధ్యక్షులు లోడె శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు అల్లె జనార్ధన్, కిసాన్‌మోర్చా జిల్లా అధ్యఓఉలు జినుకల క్రిష్ణాకర్, జిల్లా నాయకులు, మాజీ ఆత్మ చైర్మెన్ పగిడిపల్లి వెంకటేశ్వర్లు .ఇల్లా కార్యవర్గ సభ్యులు గూడబోయిన సురేష్, ధళిత మోర్చా ప్రధాన కార్యదర్శి గద్దల రఘు, కుముకుంట్ల మహిపాల్‌రెడ్డి, లోంక రాజు, గూడ యాదగిరి సయ్యద్‌నాగుల్‌మీరా, ఆరెల్లి మధు తదితరులు పాల్గొన్నారు.మంగపేట మండలంలోని భోరునర్సాపురంలో బిల్‌పాటి నాగరాజు, సారయ్య ఇద్దరూ ఒకే వారం రోజుల్లో అనారోగ్యంతో మరణించిన కుటుంబం తీవ్ర దుఖసాగరంలో ఉన్న కుటుంబాన్ని అక్కున చేర్చుకుని ప్రగాఢ సానుభూతిని తెలియజేసి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించి రూపాయలు 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్య క్రమంలో గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి క్రిష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు భూక్య జవహర్‌లాల్ తదితర బిజేపీ నాయకులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కుటుంబాన్ని పరామర్శించిన లక్ష్మణ్‌బాబు



మంగపేట అక్టోబర్14, ప్రభాతవార్త

మంగపేట మండలం గంపోని గూడెంలో హెచ్‌ఎమ్‌టీవీ జర్నలిస్ట్ ఇప్పాల నరేష్ తల్లి నారాయణమ్మ గారు ఇటీవలె మృతి చెందడంతో వారి కుటుంబాన్ని ములుగు జిల్లా అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్‌బాబు శనివారం పరామర్శించారు. మంగపేట మండలంలోని జర్నలిస్ట్ కుటుంబాలకు అండగా ఉంటానని లక్ష్మణ్‌బాబు హామీ ఇచ్చారు. నరేష్‌ను ఓదార్చారు, వారి కుటుంబానికి అధైర్య పడవద్దు లక్ష్మణ్‌బాబు తెలిపారు.

## ప్రవళిక ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

**రూ. 25 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి**

**ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్**



వెంకటాపూర్, అక్టోబర్ 14, ప్రభాతవార్త :

నిరుద్యోగిని ప్రవళిక ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేసిఆర్‌కు ఎన్నికలపై ఉన్న శ్రద్ధ, పరీక్షలపై లేదని టిఎస్‌పిఎస్ లో జరుగుతున్న అవకతవకల మూలన పరీక్షలు రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. రాసిన పరీక్షలు గ్రూప్ 1 రెండు సార్లు రద్దు చేశారని, గ్రూప్ 2 పరీక్షలు వాయిదా వేయడం, గ్రూపు 4 లాంటి రిజల్ట్ రాకపోవడం తో నిరుద్యోగులు అందోళన చెందుతున్నారని, ప్రవళిక అంత్యక్రియలకు హాజరైన విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు అడ్డుకోవడం సరికాదని సాగర్ పేర్కొన్నారు.

## కొత్తగూడ మండలంలో కాంగ్రెస్ కు ఎదురు దెబ్బ

**కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరిక**

**గులాబీ కండువా కప్పి సర్పంచ్, ఉపసర్పంచ్‌లను**

**పార్టీలోకి ఆహ్వానించిన బిఆర్ఎస్ అభ్యర్థి నాగజ్యోతి**

ములుగు, అక్టోబర్ 14, ప్రభాతవార్త :

ములుగు నియోజకవర్గం కొత్తగూడ మండలంలో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ తగిలింది. సుమారు 2 వేల మంది ఓటర్లకు ప్రాతినిథ్యం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీకి చెందిన రాంపూర్ సర్పంచ్ ఈస ం స్వామి, జంగవాని గూడెం ఉపసర్పంచ్ కంచర్ల శ్రీనివాసా చారి కాంగ్రెస్ పార్టీని వీడిశుక్రవారం ములుగులో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. టిఎస్ రెడ్కో చైర్మన్, ములుగు మండల ఎన్నికల ఇంచార్జ్ ఏరువా సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరిన సర్పంచ్, ఉపసర్పంచ్‌లను ములుగు జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాంపూర్ సర్పంచ్ ఈసం స్వామి మాట్లాడుతూ 40 వేల ఎకరాలకు సంబంధించి 10 వేల మందికి సిఎం కేసిఆర్ పోడు పట్టాలు ఇప్పించారని తెలిపారు. ఉపసర్పంచ్ శ్రీనివాసాచారి మాట్లాడుతూ భూమి సాగు చేసుకుంటున్న గిరిజనేతరులకు పట్టాలు ఇచ్చిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందని అన్నారు. 2005 ఎఫ్ఆర్ఓ చట్టం అమలులోకి వచ్చిన తేదీ నుండి 75 సంవత్సరాల క్రితం ఏజెన్సీలో స్థిరపడిన గిరిజనేతరులకు మాత్రమే పోడు పట్టాలు పొందెందుకు అర్హులని తెలిపారు. దీని ప్రకారం స్వాతంత్ర్యానికి పూర్వం ఏజెన్సీ ఏరియాలో స్థిరపడిన గిరిజనేతరులకు మాత్రమే పోడు భూమిపై హక్కు ఉంటుందని, ఈ విషయాన్ని ప్రక్కన పెట్టి కాంగ్రెస్ పార్టీ తప్పిదాన్ని కప్పిపుచ్చి ఓటర్లను మభ్యపెడుతూ గిరిజనేతరులకు కూడా పట్టాలు ఇవ్వాలని, ఎమ్మెల్యే సీతక్క మాట్లాడటం విడ్డూరంగా ఉందని అన్నారు. సీతక్క స్వార్థపూరిత రాజకీయాలు, ద్వంద వైఖరికి నిరసనగా



సర్పంచ్, ఉపసర్పంచ్‌లమైనా మేము కాంగ్రెస్ పార్టీని బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ఆమె తెలిపారు. బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి మాట్లాడుతూ ములుగులో జరుగుతున్న అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ లో చేరుతున్న ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని అన్నారు. గత ప్రభుత్వాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు తెలంగాణకు చేసింది ఏమి లేదని, కేసిఆర్ తన ప్రాణాలను ఫణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రం సాధించుకొని అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. అభివృద్ధి చేసే కేసిఆర్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు పొదెం క్రిష్ణ ప్రసాద్, బిఆర్ఎస్ కొత్తగూడ మండలం అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు, ఓడిసిఎంఎస్ వైస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం

**-కాంగ్రెస్ పార్టీలో చేరిన ఇతర పార్టీల ప్రజలు నాయకులు**



గోవిందరావుపేట ప్రభాతవార్త:

ఎన్నికలు సమీపిస్తున్న వేళ మండల వ్యాప్తంగా రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. దీనిలో భాగంగా శనివారం మండలంలోని పస్ర, చల్వాయి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సూమరు 200 మంది ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే సీతక్క కాంగ్రెస్ కండువా కప్పి సభ్యులను ఘనంగా వేదిక మీద పార్టీలోకి ఆహ్వానించారు. మండలంలోని చల్వాయి, పస్ర గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్యఅతిధిగా ఏఐసీసీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క హాజరై వివిధ కుల సంఘాల నుండి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చేవారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించడానికి వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి విచ్చేసిన వారందరికీ నా తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. శనివారం వివిధ కుల సంఘాల నుండి 200 కుటుంబాలకు పైగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని పార్టీ పోరాటాలలో భాగం అయినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, వారికి ఎల్లప్పుడూ అండబగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకురాల్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ

**-తొమ్మిది రోజులపాటు కొనసాగనున్న వేడుక**

**-గ్రామీణ ప్రాంతాల్లో పండుగ వాతావరణం**



గోవిందరావుపేట ప్రభాతవార్త:

మండలంలోని గ్రామాలలో ప్రతి ఏడాది బతుకమ్మ పండుగ వచ్చిందంటే చాలు తెలంగాణ ఆడపడుచులు ఎక్కడున్నా వారం రోజుల ముందే పుట్టింటికి చేరుకుని ఆనందోత్సాహాలతో పండుగ ఏర్పాట్లు చేసుకుంటారు. ఆశ్వయుజ అమావాస్య శనివారం నాడు ఎంగిలిపూల బతుకమ్మగా ప్రారంభమయ్యే సంబరాలు తొమ్మిదిరోజుల పాటు సాగి సద్దుల బతుకమ్మ రోజు గౌరమ్మను సాగనంపడంతో ముగుస్తాయి. శనివారం ఎంగిలిపూల బతుకమ్మ సందర్భంగా మండల ంలోని ఆడపడుచులు పెద్ద ఎత్తున ప్రకృతి పూలతో బతుకమ్మలు పేర్చి తమతమ గ్రామాల్లోని దేవాలయాల్లో ఆటపాటలతో ఎంగిలిపూల బతుకమ్మను ఘనంగా నిర్వహిం చుకున్నారు. ప్రతి రోజు ఆడపడుచులు చిన్న చిన్న బతుకమ్మలు చేసి సాయంత్రం పూట ఆనందోత్సాహాలతో బతుకమ్మ చుట్టూ తిరుగుతూ పాటలు పాడుకుంటూ ఆటలు ఆడతారు. శనివారం ఎంగిలిపూల బతుకమ్మతో వేడుకలు ప్రారంభమై ఈనెల 22వతేదీన సద్దుల బతుకమ్మ జరుపుకోనున్నారు.

## ఓట్ల కోసం విపక్షాల శవ రాజకీయాలు సిగ్గుచేటు

**మంచి భవిష్యత్తు ఉన్న బిడ్డ మృతి బాధాకరం**

**తొందరపాటు నిర్ణయా లతో ఆత్మహత్యలు వద్దు**

**ఆత్మహత్యల నివారణకు ప్రతి ఒక్కరు కృషిచేయండి**

**తెలంగాణ రాష్ట్ర రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి**

ములుగు, అక్టోబర్ 14, ప్రభాతవార్త :

మంచి భవిష్యత్తు ఉన్న బిడ్డా మరణం బాధాకరమని, దీనిని ప్రతిపక్ష నాయకులు ఓట్ల కోసం రోడ్ల మీదికొచ్చి రచ్చ చేసే ముందు కొన్ని ప్రశ్నలకు సమాధానం చెపా ్ప లని టిఎస్ రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి అన్నారు. పరీక్షలు వాయిదా వేయాలని టీఎస్‌పీఎస్‌సి ని ముట్టడించింది ఎవరు ? పరీక్షలు వాయిదా వేయాలని క్యాంపెయిన్ నడిపిన మాజీ ఐపీఎస్ అధికారి ఎవరు ? పరీక్షలు వాయిదా వేయాలని కథనాలు ప్రసారం చేసిన మీడియా సంస ్థ ఎవరిది ? ఇప్పుడు ఎన్నికలున్నాయని పరీక్షలు రద్దు చేస్తే దానిని సైతం సర్కారుకు ఆపాదించి రాజకీయం చేస్తున్నదెవరని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల కోడు కారణంగా ఎలాంటి పోటీ పరీక్షలు నిర్వహించే పరిస్థితి ఉండదని తెలిసి కూడా ఈ కుటిల రాజకీయం ఓట్ల కోసం చేయడం సరైంది కాదని ఆయన అన్నారు. మరణానికి కారణమేంటో పూర్తిగా తెలుసుకోకుండా రాబంధుల్లా వాలిపోయారని సతీష్ రెడ్డి తెలిపారు. తమ బిడ్డా చావుని రాజకీయం చేయవద్దని తల్లిదండ్రులు వేడుకున్నా, వారి కన్నీరు చూసైనా మీ నీచమైన రాజకీయాలు ఆపలేదని, ఒక పార్టీని మించి మరో పార్టీ ఏదో ఘనకార్యం చేసినట్లు అక్కడకు



చేరి రాత్రంతా డ్రామా నడించారని ఆయన పేర్కొన్నారు. పసిబిడ్డల శవాల మీద రాజకీయం మీకు కొత్తేం కాదని, అబద్ధం వేగంగా వ్యాప్తి చెందుతుందని, నిజం నిలకడగా తెలుస్తుందని ఆయన వివరించారు. మీ నీచ రాజకీయాలు ప్రజలకు అర్థమైన రోజున మీ బ్రతుకులు ఏమౌతాయోనని సతీష్ రెడ్డి తెలిపారు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు మరో బిడ్డా ఇలా చేసుకోకుండా మనోధైర్యం నింపేలా మాట్లాడాలని, వారి తల్లిదండ్రులకు కాస్త సాంత్వన చేకూర్చేలా పనులు చేయాలని, అంతేకాని వారి బాధను రెట్టింపు చేసి, అనంత వాయువుల్లో కలిసిన బిడ్డల ఆత్మకు శాంతి లేకుండా చేయవద్దని రెడ్కో చైర్మన్ కోరారు.

# నేటి నుండి ఘనంగా ప్రారంభం కానున్న దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు



*గార్ల, అక్టోబర్14 ప్రభాతవార్త:*
మండలంలో శ్రీదుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్స వాలు ఆదివారం నుండి ఘనంగా ప్రారంభం కానున్నాయి. మండల కేంద్రంలో శివాలయం వీధి ఏవిఆర్ఫంక్షన్హాల్, సమతహైస్కూల్ ఆవర ణంలో, మండల పరిధి మర్రిగూడెం, తదితర గ్రామాలలో వేదపండితులు మంత్రోత్స రణాలతో అమ్మవారి మాలధారణ స్వాములతో కలిసి అమ్మవారి విగ్రహాలను మండలపాలలో కలశస్థాపన చేసి ప్రతిష్టతో నవరాత్రి ఉత్స వాలు ప్రారంభం అవుతాయని ఆయా దుర్గాభవాని, దుర్గాదేవి భక్తకమిటి తెలిపారు. మర్రిగూడెం శ్రీదుర్గారామ లింగేశ్వర స్వామి దేవస్థానం ఆద్వర్యంలో నిర్వహించే అమ్మవారి నిత్యపూజలు 16న శ్రీబాలత్రిపురాసుందరీదేవిగా గాజులతో అలంకరించి అమ్మవారి ప్రత్యేక పూజలు, సాయంత్రం పల్లకీసేవా, 17న శ్రీగాయత్రిదేవి అవతారంలో అమ్మవారికి 108బిందేలతో అభిషేకం, సాయంత్రం గుమ్మడికాయల పూజ, 18న శ్రీలలిత త్రిపుర సుందరీదేవి అవతారంలో అమ్మవారికి లలిత సహస్రనామ పారాయణం, సాయంత్రం 1000 ప్రమీదలతో దీపోత్స వం, 19న శ్రీఅన్నపూర్ణదేవి అవతారంలో అమ్మవారికి అన్నాభిషేకం అలంకరణ, బోనాలు సమర్పణ, సాయంత్రం నిత్యఅర్చన దుర్గాభవాని శరణుగోష, 20న శ్రీమహాలక్ష్మిదేవి అవతారంలో అమ్మవారికి కనకాభజషేకం అలంకరణ, సాయంత్రం మహిళలతో సామూహిక కుంకుమపూజలు జరుపబడును. 21న శ్రీసరస్వతిదేవి అవతారంలో అమ్మవారి సరస్వతిపూజ పిల్లలకు అక్షరాబ్యాసం, సాయంత్రం 108రకాల నైవేద్యాలను సమర్పణ, 22న శ్రీదుర్గాదేవి అవతారంలో అమ్మవారికి పుష్పాభిషేకం, సాయంత్రం బతుకమ్మ పూజలు, 23న శ్రీమహిషాసురమర్ధినిదేవి అవతారంలో అమ్మవారికి మహాపూర్ణాహుతి, సాయంత్రం మహాఅన్నదాన కార్యక్రమం, రాక్షససంహారణ, 24న శ్రీరాజరాజేశ్వరీదేవి అవతారంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉద్వాసన చేసి, మాలధృారణస్వాములు దీక్ష విరమణ అనంతరం మండల కేంద్రంలో పాటు, గ్రామాలలో ప్రధాన వీధులలో అమ్మవారిని శోభ యాత్ర నిర్వహించి పాఖాలయేటిలో నిమజ్జనం జరుగునని భక్తులు అమ్మవారి నిత్యపూజలలో పాల్గొని అమ్మవారి కృపకు ప్రాప్తులు కాగలరని శ్రీదుర్గాదేవి అమ్మవారి కమిటిలు కోరారు.

# బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం

**-సంక్షేమ పథకాలే బిఆర్ఎస్‌ని గెలిపిస్తాయి**

**-బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి**

*గోవిందరావుపేట ప్రభాతవార్త:*
సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని బడే నాగజ్యోతి అన్నారు. గెలుపే లక్ష్యంగా మండలంలోని చల్వాయి గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని మండల అధ్యక్షులు సురపనేని సాయికుమార్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. శనివారం ప్రచారంలో భాగంగా టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బడే నాగజ్యోతి మాట్లాడుతూ..కార్యకర్తలను నూతన ఉత్స హాన్ని నింపారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మట్లాడుతూ..రైతుల పదివేళ్ళు మట్టిలో పనిచేస్తేనే మనందరికి అయిదు వేళ్ళు నోటిలోకి వెళ్తాయి. తెలంగాణ ప్రభుత్వం తెచ్చుకున్న తర్వాత కరెంటు కొరత కూడా లేకుండా జరిగిందన్నారు. అదేవిధంగా అసరా పెన్షన్లు, కళ్యాణిలక్ష్మి, షాదీముబారక్, డబుల్ బెడ్ రూం ఇళ్ళు, కేసీఆర్ కిట్ వంటి పథకాలు కూడా తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే అమలవుతు న్నాయ న్నారు. ఇన్ని పథకాలను అమలు చేయడం కేసీఆర్ కే సాధ్యం. ఇంకా ఎవరికి చేతకాదు. రాష్ట్రంలో 46లక్షల మందికి పెన్షన్లు అందతున్నాయి. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం సంవత్స రానికి రూ.12 వేల కోట్లు ఖర్చు చేస్తుంది. బీడి కార్మికులు, ఒంటరి మహిళలు, బోద కాలు, బాధితులు, కిడ్నీ పెషెంట్లకు పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ. తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే 57 సంవత్స రాలు దాటిన వారికి పెన్షన్ రూ. 2016 ఇస్తున్నార న్నారు. కేసిఆర్ సహకారంతో ములుగు జిల్లా అభివృద్ధిలో ముందు ఉంది. ఈ కార్యక్రమంలో చల్వాయి గ్రామ కమిటీ అధ్యక్షురాలు నాం పూర్ణ చందర్ ఆధ్వ ర్యంలో భాగంగా ములుగుజిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు, గోవిందరావుపేట ఇంచార్జ్ సమ్మరావు, ములుగు జిల్లా రైతు కోఆర్డినేటర్ పళ్ళ బుచ్చయ్య, ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, జడ్పిటిసి తుమ్మల హరి బాబు. రైతు కోఆర్డినేటర్ పిన్నింటి మధు సూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహ నాయక్,పృధ్విరాజ్ ఊట్ల గోవిందరావుపేట సోషల్ మీడియా కోఆర్డినేర్, బి.సురేందర్ గౌడ్, ఎంపీటీసీ ఏ.శ్రీనివాస్‌రావు, చల్వాయి సర్పంచ్ ఈసం సమ్మయ్య, భూరెడ్డి మధు అధికా ప్రతినిధి, చుక్క గట్టయ్య ఉపాధ్యక్షులు, తొలి మలిదశ గోవిందరావుపేట ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు అజ్మీర సురేష్, మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ చందూలాల్, వి.నాగరాజు, ఎస్.కృష్ణారావు, ఎస్.దేవేందర్‌రావు, మండల్ నాయకులు, ఏ.హనుమంతురావు, ఉపసర్పంచ్, సీనియర్ నాయకులు డి.సంజీవ, వి.మోహన్, గోవిందరావుపేట గ్రామ కమిటీ అధ్యక్షులు అక్కినపల్లి రమేష్, పస్ర గ్రామ కమిటీ అధ్యక్షులు తాటికొండ శ్రీనివాసాచారి, రేండ్ల శ్రీనివాస్ మండల్ నాయకులు, సత్తు భద్రయ్య, మహేందర్, బొల్లం ప్రసాద్, బి.ఓదెలు, కొండి రమేష్ ఉపాధ్యక్షులు, ఎస్.యాకోబు, జి.రఘు, పి.భద్రయ్య, ఆర్.మల్లేష్, పి.స్వామి, బి.లింగ య్య, ఆర్.హనుమంతు, ఐలేని, వెంకన్న, కే.రవి, మహిళలు బిఆర్ఎస్ పార్టీ నాయ కులు, ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాలు, వివిధ సంఘాల నాయకులు, యూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# అధ్వానంగా ఆర్టీసీ బస్టాండ్ ...!!

**-లక్షల్లో నిర్మించి లక్షణంగా వదిలిన వైనం**

**-సౌకర్యాలు లేక బస్సుల కోసం చెట్ల నీడల్లో ప్రయాణికులు**

**-నిర్లక్ష్యపు దోరణిలో వ్యవహరిస్తున్న ఆర్టీసీ అధికారులు**

**-హన్మకొండ 2 డిపో మేనేజర్ పట్టింపులేని తనమే కారణమా ..?**

*మేడారం, ప్రభాతవార్త :*
ప్రయాణికుల కోసం తాడ్వాయిలో నిర్మించిన ఆర్టీసీ బస్టాండ్‌ను పట్టించుకోగా అధ్వానంగా మారిందనే ఆరోపణలు వస్తున్నాయి. గడిచిన 15 సంవత్స రాల కాలం క్రితం ప్రయాణికులకు బస్టాండ్ సౌకర్యం లేక హోటళ్ళ వెంబడి చెట్ల కింద నిలబడేది. అలాంటిది లక్షల రూపాయలను ఖర్చు చేసి బస్టాండ్‌ను నిర్మించారు. మరుగుదొడ్లు, చేతిపంపులు ఏర్పాటు చేయించారు. రెండేండ్ల పాటు మంచిగానే నడిపారు. ఆ తరువాత అధికారులు బస్టాండ్ వైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదంటున్నారు. రాత్రి సమయంలో పశువులకు నిలయంగా మారింది. చెత్తా, చెదారం తొలగించుటకు స్లీపర్‌ను ఏర్పాటు చేశారు. కానీ ఆ స్లీపర్‌కు సక్రమంగా జీతాలు ఇవ్వడం లేదంటున్నారు. మారు మూల గ్రామాల నుండి పట్ట ణాలకు వెళ్ళేందుకు మండల కేంద్రానికి బస్టాండ్‌కు వస్తే సేద తీర్చుకునేందుకు సౌకర్యం లేదు. చేతిపంపు పనిచేయడం లేదు. మరుగుదొడ్ల చుట్టూ పిచ్చిమొక్కలు మొలిచి పనికి రాకుండా పోయాయి. సౌకర్యాలు లేక ప్రయాణికులు రోడ్డు పక్కనే గల చెట్ల నీడలో నిలబడి ఉంటున్నారు. బస్సులు వచ్చే దాక ఎదురుచూపులతోనే గంటల తరబడి ఇబ్బందులు పడుతున్నారు. 2 డిపోకు చెందిన అధికారులు తాడ్వాయి బస్టాండ్‌పై పట్టించుకోవడం లేదని వారి నిర్లక్ష్యమే కారణమని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా బస్సులోపలికి రావడం లేదు. రోడ్డు మీద నుండి అటువైపుగానే వెళ్తున్నాయి. కంట్రోలర్ పల్లెర్ల బ్రహ్మచారి పని చేసినప్పుడు ప్రయాణికులకు సేవలందించేది. బస్టాండ్‌లో సాగునీళ్ళు, వెళుతూరు కోసం లైట్‌లు ఏర్పాటు చేయించారు. ఇప్పుడు కంట్రోలర్ లేకపోవడంతో అవస్థలు ఏర్పడుతున్నాయి. కంట్రోలర్‌ను ఏర్పాటు చేస్తే బస్సులో రోడ్ల మీదనే కాకుండా బస్టాండ్ లోపలికి వస్తాయంటున్నారు.





# ఘనంగా ప్రారంభమైన బతుకమ్మ సంబరాలు

*ఏటూర్‌నాగారం,అక్టోబర్ 14, ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో ఆటపాటలతో శనివారం ఘనంగా బతుకమ్మ సంబరాలు ప్రారంభమైయ్యాయి. పలు ఆలయాల్లో, పలు ప్రధాన కూడళ్ల వద్ద బతుకమ్మలతో మహిళలు, చిన్నారులు ఆటపాటలు, కోలాటాలతో సందడి చేశారు. తెలంగాణలో 9 రోజుల పాటు బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటనున్నాయి. తీరొక్క పూలతో బతుకమ్మలను ఆలంకరించి తొమ్మిది రోజుల పాటు ఆడి పాడి గౌరీ దేవిని అత్యంత భక్తి శ్రద్దలతో పూజిస్తారు. బతుకమ్మ పాటలతో మండల కేంద్రంలోని పలు వీధులు హోరెత్తి పోయాయి. వివిధ కమిటీలు బతుకమ్మ సంబరాలకై మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘనలు జరగకుండా పోలీస్‌లు బందో బస్త్ చేయడం జరిగింది.

## కేయూ మొదటిగేట్ వద్ద బీసీ విద్యార్థిసంఘం బీఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మదగ్ధం

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 14 ప్రభాతవార్త :*



గ్రూప్1 పేపర్ లీకేజీ, రెండుసార్లు గ్రూప్ 1 పేపర్‌రద్దు కావడం వల్ల, గ్రూప్ 2 పేపర్ వాయిదా వేయడం వల్ల నిరాశకు లోనై ప్రవళిక ఆత్మహత్య చేసు కుందని, ఇది ముమ్మాటికి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్, సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ప్రభుత్వ హత్య అని నిరసిస్తూ కేసీఆర్ దిష్టిబొమ్మను శనివారం దగ్ధం చేశారు. ప్రవళిక కుటుంబానికి న్యాయం చేయాలని, కోటిరూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, అదేవిధంగా కేయూ జేఏసీ, ఓయూ జేఏసీ నాయకులు తిరుపతి యాదవ్, గుగులోతు రాజునాయక్, విజయ్‌ఖాన్న, వెంకట్‌రెడ్డి, బండిగా రాకేష్‌లపై బీఆర్ఎస్ గుండాలు, పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దాడిచేసిన బీఆర్ఎస్ గుండాలపై కేసులు నమోదు చేయాలని, వారిపై చరయలు తీసుకోవాలన్నారు. బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అరెగంటి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ పరకాల టికెట్ ఆశావహుడు సోల్తి కిరణ్, బీఎస్‌ఎఫ్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు బొట్ల మనోహర్, బీసీ విద్యార్థి సంఘం కేయూ అధ్యక్షుడు మధుగౌడ్, నాయకులు సాయిరాం, శ్రీకాంత్, వెంకటేష్, గణేష్, అనిల్, శ్రీశైలం పాల్గొన్నారు.

## భారీ పోలీస్ బందోబస్తు మధ్య ప్రవళిక అంత్యక్రియలు

**విషాదంలో బిక్కాజిపల్లి కుటుంబాన్ని ఆదుకోవాలి**

*దుగ్గొండి, అక్టోబర్ 14, ప్రభాతవార్త*



రాష్ట్ర వ్యాప్తంగా నిరు ద్యోగ విద్యార్థిని ప్రవళిక ఆత్మ హత్యకు పాల్ప డిన సంఘటన వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం బిక్కాజి పల్లిలో నెలకొన్నది శని వారం మృతురాలు ప్రవళిక అంత్య క్రియలు భారీ బందోబస్తు మధ్య వివిధ రాజకీయ పార్టీల నిరసన మధ్య పోలీసులు కుటుంబ సభ్యుల సమక్షంలో అంత్యక్రియలు సజావుగా నిర్వహించారు. హైదరాబాద్‌లో శుక్రవారం సాయంత్రం గ్రూప్-2 పరీక్షలు వాయిదా పడడంతో ఆవేదన చెందిన విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడినట్లు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనాలకు దారితీసింది. దుగ్గొండి మండలం బిక్కాజిపల్లి గ్రామానికి చెందిన మర్రి లింగయ్య విజయ దంపతులకు మర్రి ప్రవళిక(23)పై చదువుల కోసం హైదరాబాద్‌లో ఉంటూ గ్రూప్-2 శిక్షణ తీసుకుంటుంది. సాయంత్రం అశోక్‌నగర్‌లో బృందావన్ గర్ల్స్ హాస్టల్లో ఆత్మహత్యకు పాల్పడినట్లు వార్తలు వెలువడంతో సమాచారం దావానంల వ్యాపించింది. గ్రూప్ శిక్షణ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడినట్లు వెలుసుకున్న నిరుద్యోగ యువత పలు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. శనివారం బిక్కాజిపల్లి గ్రామంలో మృతురాలు ప్రవళిక మరణించిన విషయం తెలుసుకొని గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి. కాంగ్రెస్ పార్టీ, బిజెపి, బీఎస్‌పి నాయకులు మృతురాలు తల్లిదండ్రులను పరామర్శించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మృతురాలు కుటుంబానికి రెండు కోట్ల నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ఉస్మానియా యూనివర్సిటీ జాక్ నేతలు బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఎన్నికల కోడ్ ఉండడంతో రాజకీయ పరమైన సమస్యలు వస్తాయని పోలీసులు అంత్య క్రియలు నిర్వహించారు.



# శంకుస్థాపన చేసినా పనులకు మోక్షం కలగలేదు

**నడికూడ,(ప్రభాతవార్త):**
పరకాల నియోజక వర్గం నడికూడ మండలం లోని కంఠాత్మకూర్ హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి 6 నెలల గడిచినా పనులకు మోక్షం కలగలేదు. ఈ బ్రిడ్జి నిర్మాణంతో ఈ ప్రాంత ప్రజల కల నెరవేరుతుందని సంతోషపడ్డారు కాని ఈ వర్షాకాలం కూడా ఇబ్బందులు తప్పలేదు. పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి 6 నెలల క్రితం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వచ్చే వర్షాకాలం వరకు బ్రిడ్జి పూర్తవుతుంది ఎన్నో ఏళ్ల ప్రజల కల నెరవేరబోతుందని చెప్పడంతో హర్షం వ్యక్తం చేశారు. కాని ఇప్పటి వరకు కూడా పనులు మొదలుపెట్టకపోవడంతో పలు విమర్శలు ఎదురవుతున్నాయి. అంతే కాకుండా ఏన్నో ఏళ్ళ క్రితం కట్టిన కాజ్వే కావడంతో వరద తాకిడికి బండలు తేలి అధ్వానంగా మారింది. గత 6 నెలల క్రితం పనులకు శంకుస్థాన చేసి ఇప్పటి వరకు పనులు మొదలు కాకపోవడం అధికారులు,



నాయ కులు విఫలం చెందారనే ఆరోపణలు వినిపి స్తున్నాయి పరకాల, నడికూడ, కమలాపూర్ మండల ప్రజలకు ఉపయోగకరం.. ఈ బ్రిడ్జి నిర్మాణం అయితే పరకాల, నడికూడ మండలాల ప్రజలతో పాటు కమలాపూర్ మండలంలోని గూనిపర్తి, అంబాల, మాదన్నపేట గ్రామాల వారికి ఉపయోగ పడుతుంది. పరకాల నుండి హన్మ కొండకు ఇది ప్రధాన దారి కావడం వర్షా కాలంలో కొద్దిపాటి వర్షానికే పై నుండి వచ్చే వరద కాజ్వే పై నుండి పోవడం రాకపోకలకు అంత రాయం ఏర్పడుతుంది. దీంతో వాహన దారులు, వ్యవసాయానికి, వ్యవసాయ కూలీలు, గౌడ కులస్తులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వాహనదారులు చుట్టు తిరిగి దాదాపు 20 కిలోమీటర్లు తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్ప డుతుంది.

**బ్రిడ్జి కోసం దర్నాలు, నిరసన కార్యక్రమాలు..**
కంఠాత్మకూర్ బ్రిడ్జి నిర్మాణం లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఈ బ్రిడ్జి నిర్మాణం కోసం దర్నా కార్యక్ర మాలు, నిరసన కార్యక్ర మాలు చేసిన సందర్బాలు ఉన్నాయి. ప్రతిపక్ష నాయకులు దర్నా కార్యక్ర మాలు నిర్వహించి వెంటనే హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని పలు విమర్శలు చేశారు. ఈ వర్షా కాలం కూడా స్థానిక ప్రజలు బ్రిడ్జి వద్ద నిరసన కార్యక్ర మాలు చేపట్టి ఎమ్మెల్యే మాట తప్పాడంటూ ఆరోపిస్తూ విమర్శలు చేశారు. ఇప్పటికీ శంకుస్థాపన చేసి పనులు మొదలు పెట్టకపోవడం మళ్ళీ ప్రతిపక్షాల విమర్శలకు తావిచ్చినట్లేనని పలువురు భావిస్తున్నారు.

# కన్నుల పండువగా శ్రీ శారద హరిద్రా దర్శనం

**బారులు తీరిన భక్తులు**
**అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నరేందర్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య**

**పోచమ్మ మైదాన్, అక్టోబర్ 14, ప్రభాత వార్త**
వరంగల్ జిల్లా కేంద్రంలోని శ్రీ శృంగేరి శంకరమఠంలో శ్రీ శారద శరన్నవరాత్రి ఉత్స వాలు శనివారం కన్నులపండుగగా ప్రారంభం అయ్యాయి. ఉత్స వాల తొలిరోజు శ్రీ శారద అమ్మవారు విశేషాహరిద్రా దర్శనంతో భక్తులు తన్మయత్వం చెందారు. ప్రధాన అర్చకులు నంగమేశ్వర జోషి ఆధ్వర్యంలో అర్చకులు చంద్రశేఖర శర్మ, రామకృష్ణ శర్మ, సోమశేఖర శర్మ, వివేక్‌జోషి, విశాల్ జోషి సాయి శర్మలు శ్రీ శారదా అమ్మవారికి పంచసూక్తంతో సకల నదీ జలాలతో మహాభిషేకం చేశారు. అనంతరం భక్తులు సమర్పించిన పసుపుతో



అమ్మవారిని హరిద్రా అలంకరణ చేయడం జరి గింది. ఈ సందర్బంగా శ్రీ శృంగేరి శంకర మఠం ఆస్థాన పౌరా ణికులు డాక్టర్ బాచం పల్లి సంతోష్ కుమార్ శాస్త్రి మాట్లాడుతూ శ్రీ శారద అమ్మ వారు జగత్తును ప్రసవించిన రోజు చాలా విశేష మైనదని, అందుకు అమ్మవారు జగత్ ప్రసూతిక అలంకరణతో హరిద్ర దర్శనం ఇస్తారని తెలిపారు. హరిద్ర దర్శనంతో భక్తులకు సకల కష్టాలు బాధలు తొలగి లోక కళ్యాణం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ వరంగల్ శంకరమఠం అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే నరేందర్, ఎమ్మెల్సీ, సంరక్ష ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ పోల నటరాజు తదితరులు అమ్మవారిని దర్శించు కున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ శంకర సేవా సమితి సభ్యులు రామారావు, భాస్కర్, రవీందర్, దేవేందర్, రాజేంద్ర ప్రసాద్, మదన్మోహన్, రాజు, సంధ్యారాణి, పద్మ, రమాదేవి, కల్యాణిలు అశేషంగా హాజరైన భక్తులకు సేవలందించారు.



వరంగల్, హనుమ కొండ, కాజీపేట తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు బారులు తీరారు. అమ్మవారి దర్శనం అనంతరం ప్రసాద వితరణ జరిగింది.

# హైకోర్టు ఆదేశాలు బేఖాతర్..!

**-ప్రభుత్వ ఆస్తిని స్వాధీనం చేసుకోవాలని తీర్పు**
**-పట్టించుకోని అధికారులు**
**-బినామి పేర్లపై నిర్మాణం చేపడుతున్న ఓ అధికారి**

**నర్సంపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త**
12 సంవత్సరాల క్రితం అప్పటి జిల్లా కలెక్టర్ పట్టణంలోని ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మిస్తున్న భూమిని స్వాధీనం చేసుకోవాలని అప్పటి అధికారులకు చెప్పింది. అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఓ ప్రభుత్వ అధికారి బినామీ పేర్లపై ఆ ఇంటిని యదేచ్ఛగా నిర్మిస్తున్నారు. వివరాల్లోకి వెళితే పట్టణంలోని వరంగల్‌రోడ్డు ప్రధాన రహదారిని ఆనుకొని 702 సర్వే నెంబర్‌లో ఉన్న ప్రభుత్వ భూమిలో ఓ వ్యక్తి అక్రమ నిర్మాణం చేపడుతుండగా అప్పటి జిల్లా కలెక్టర్ వాకాటి కరుణ ఇది ప్రభుత్వ భూమి అని బోర్డు పెట్టించి రెవెన్యూ అధికారులు ఇట్టి స్థలంతో పాటు అక్రమ నిర్మాణాన్ని వాడుకోవాలని చెప్పింది. 2011లో గ్రామ పంచాయతీ ఇచ్చిన గ్రౌండ్ ఫ్లోర్ అనుమతితో భూయజమానులమని చెప్పు కుంటున్న వారు భవన నిర్మాణం చేపట్టారు. అది ప్రభుత్వ భూమి అని ఫిర్యాదు రావడంతో కలెక్టర్ కరుణ స్పెషల్ సర్వే టీమ్, ఎంఆర్ఐలతో సర్వే చేయించి ప్రభుత్వ భూమిగా నిర్ధారించింది. 2012లో నిర్మాణ దారులు హైకోర్టుకు రిటపిటీషన్ అప్పీల్‌కు వెళ్లారు. ఇందులో భాగంగా హైకోర్టు, రెవిన్యూ పిటీషనర్ల వాదనలు విన్న తర్వాత అట్టి భూమి ప్రభుత్వ భూమి అని తేల్చి చెప్పింది. దీంతో అట్టిభూమిని రెవిన్యూ అధికారులు స్వాధీనం చేసుకోవాలని కోర్టు తీర్పు చెప్పినప్పటికి అధికారులు నిర్లక్ష్యం చేస్తూ నిర్మాణ దారులు కోర్టు నుంచి ఆర్డర్ తెచ్చుకున్నారని మళ్లీ మేము అప్పీల్‌కు వెళతామని దాటవేశారు. దీంతో నిర్మాణ దారులు అప్పటి నుంచి ఆ బిల్డింగ్‌పై అప్పుడప్పుడు ఆజమాయిషి చేస్తూ అక్రమ నిర్మాణానికి ప్రయత్నిస్తూనే ఉన్నారు. కాగా ప్రభుత్వ డిపార్టుమెంట్‌లో ఉద్యోగిగా పనిచేస్తున్న ఓ వ్యక్తి తాను అధికారిని అనే ధీమాతో బినామీ పేర్లపై రిజిస్ట్రేషన్ చేయించి నిర్మాణాన్ని చేపడు తున్నారు. అప్పుడున్న ఆర్డీవో రెవిన్యూ అధికారులు బదిలీ కావడంతో ప్రస్తుతం ఉన్న అధికారులను మచ్చిక చేసుకొని సదరు వ్యక్తి దర్జాగా అక్రమ నిర్మాణం చేపడుతున్నారు. హైకోర్టు ఆర్డర్లను సైతం లెక్క చేయకుండా ఇటీవల ఎలక్షన్ కోడ్ వచ్చిన తెల్లారి నుండే ఇళ్ల నిర్మాణం చేపడుతున్నాడంటే ఎవరి ధైర్యంతో ఈ అక్రమ నిర్మాణం చేపడుతున్నాడని పలువురు ప్రశ్నిస్తున్నారు. అటు అధికారులు, ఇటు ప్రభుత్వ ఉద్యోగిగా ఉన్న వ్యక్తి హైకోర్టు ఆదేశాలను సైతం దిక్కరించి అక్రమ నిర్మాణం జరుగుతుందంటే ఇక చర్యలు తీసుకునే వారు ఎవరని ప్రజలు బాహాటంగా విమర్శి స్తున్నారు. 58, 59 జీవో ప్రకారం భవన నిర్మాణ దారులు దరఖాస్తు చేసుకోగా రెవిన్యూ అధికారులు జీవో తనిఖీ కమిటీ వారు అది ప్రభుత్వ భూమి అని కోర్టులో వివాదం ఉందని తిరస్క రించినట్లు తెలిసింది.



**కమీషనర్ వివరణ....**
అక్రమ నిర్మాణంపై ప్రస్తుత మున్సిపల్ కమీషనర్ వెంకటస్వామిని ప్రభాతవార్త వివరణ కోరగా 2011లో గ్రామపంచాయతీగా ఉన్నప్పుడు ఇచ్చిన అనుమతి ప్రస్తుతం చెల్లదని సెల్లార్‌కు పర్మీషన్ లేకుండా గ్రౌండ్ ఫ్లోర్ మాత్రమే అప్పటి పర్మిషన్ ఉందని అధికారికంగా 12 నెలల లోపే నిర్మాణం పూర్తి చేయాలనే అప్పటి పర్మిషన్‌లో ఉందన్నారు. ప్రస్తుతం నిర్మాణం చేపట్టాలంటే మళ్లీ మున్సిపాలిటీతో అనుమతి తీసుకోవాలని నిర్మాణం చేపట్టవద్దని నోటీసులు జారీ చేస్తామని తెలిపారు.




## పార్టీ కార్యకర్తకులకు న్యాయం చేయాలి

**..మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొలుగూరి రాజు**

**భీమదేవరపల్లి అక్టోబర్ 14 ప్రభాతవార్త:**



జాతీయ కాంగ్రెస్ పార్టీ సుదీర్ఘకాలం నుండి కాంగ్రెస్ పార్టీకి సేవలు చేస్తున్న నాయకులకు కార్యకర్తలకు న్యాయం చేయాలని మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొలుగూరి రాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ దశాబ్దకాలం నుండి కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా పార్టీని అంటిపెట్టుకొని ఉండేవారిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తిస్తే పార్టీకి ప్రజల్లో గుర్తింపు ఉంటుందని అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ విధి విధానాలపై నమ్మకం ఉంటుందని అన్నారు. తెలంగాణలో జరగబోయే ఎన్నికలకు ముందుకు పోతున్న క్రమంలో బలహీన వర్గాలకు సంబంధించిన అటువంటి నాయకులకు పార్టీలో నముచిత న్యాయం జరిగితేనే ప్రజల్లో పార్టీకి గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆదర్ రవిందర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ గైడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాశిబుగ్గ దసరా ఉత్సవాలకు సహకారం అందించండి

**కాశిబుగ్గ ఉత్సవ సమితి**

**పోచమ్మ మైదాన్, అక్టోబర్ 14, ప్రభాత వార్త**



కాశిబుగ్గ ఉత్స వ సమితి అధ్యక్షులు ధూపం సంపత్ ఆధ్వర్యంలో తెలంగాణ శాసన మండలి ఉప సభాపతి బండ ప్రకాష్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కాశిబుగ్గలో జరుగుతున్న బతుకమ్మ, దసరా ఉత్స వాలకు కావల్సిన ఏర్పాట్లు చేసేందు సహకారంర అందించాలని కాశిబుగ్గ ఉత్స వ సమితి వారు శనివారం వినతి పత్రం అందించారు. ఈ సందర్బంగా బండ ప్రకాశ్ మాట్లాడుతూ బతుకమ్మ, దసరా ఉత్స వాలకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలేత్తకుండా ఏర్పాట్లు చేసేందుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దసరా ఉత్స వ సమితి కన్వీనర్ బయ్యస్వామి, ప్రధాన కార్యదర్శి సముద్రాల పరమేశ్వర్, దసరా పరపతి సంఘం ప్రధాన కార్యదర్శి బాంబుల కుమార్, రాచర్ల శ్రీనివాస్, మార్త అంజనేయులు, గుత్తికొండ నవీన్, ఓంప్రకాశ్ కొలారియా, గోరంటల రాజు, సిద్దుజు శ్రీనివాస్, వేముల నాగరాజు, గణిపాక సుధాకర్, వలుపదాసు గోపీ, సిలువేరు థామస్, ఉత్స వ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో బతుకమ్మ సందడి

**గంగారం, అక్టోబర్ 14, ప్రభాతవార్త**
ఏజెన్సీలోని గంగారం మండలంలో శనివారం బతుకమ్మ ఉత్స వాల సందడి చోటు చేసుకుంది. ఉత్స వాలలో భాగంగా తొలిరోజు ఎంగిలిపూల బతు కమ్మ వేడు కలను మండలంలో ఘనంగా నిర్వ హించారు. అన్ని గ్రామా



ల్లో ఆడపడచులు సాంప్రదాయ రీతిలో రకరకాల పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో పండుగ జరుపుకున్నారు. కోలాటాలు, బతుకమ్మ పాటలతో హోరెత్తించిన మహిళలు అనంతరం బతుకమ్మలను నీటి వనరుల్లో నిమజ్జనం చేసారు.

జనగామ వార్త



# తీరొక్క పూలతో దివ్యకాంతుల బతుకమ్మ

-బతుకమ్మ పాటలతో మారుమోగిన ఊరువాడ

- గౌరమ్మకు ప్రత్యేకపూజలు

*జనగామ టౌన్, అక్టోబరు 14 (ప్రభాతవార్త) :*

తెలంగాణ ఆడపడుచులు ఎంతో సంబురంగా తొమ్మిదిరోజులపాటు జరుపుకునే బతుకమ్మ సంబరాలు శనివారం జిల్లాకేంద్రంలో ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మను తీరొక్క పూలతో పేర్చి పసుపు గౌరమ్మ, గుమ్మడిపువ్వు గౌరమ్మను బతుకమ్మపై ప్రతిష్ఠించి ప్రత్యేకపూజలు చేశారు. బతుకమ్మ ప్రారంభమయ్యేరోజును పిత్ర అమావాస్యగా దానినే పెత్రం అమావాస్యగా పేర్కొంటారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించిన పాటలు ఆలపించడంతోపాటు కోలాటాలు, చప్పట్లు తొలిరోజు సంబరాలు



అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. జిల్లాకేంద్రంలో మహిళలు ఆనందోత్సవాలతో ఆచార సాంప్రదాయాలతో మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మతో ఘనంగా ప్రారంభించారు. మహిళలు, యువతులు బతుకమ్మను పేర్చి బతుకమ్మకుంట, దేవాలయాలు, బాణాపురం ఏరియా, సెయింట్ మేరీస్, వెంకన్నకుంట, కురుమవాడ, గిర్నిగడ్డ, గణేష్‌వీధి, రెడ్డివాడ, శివాలయం వీధి, సాయినగర్, జయశంకర్‌నగర్, బాలాజీనగర్ శ్రీనగర్ తదితర ప్రాంతాలలోని ప్రధాన కూడళ్ల వద్దకు తీసుకవెళ్లి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. ఒక్కసి పువ్వేసి చందమామ అంటూ చుట్టు తిరుగుతూ పాటలు పాడుతూ కోలాటాలు, నృత్యాలతో చిన్నాపెద్దా తేడా లేకుండా ఘనంగా పండుగ జరుపుకున్నారు. దీంతో వాడ వాడన ఎక్కడచూసినా పండుగ వాతావరణం నెలకొంది. బతుకమ్మ పండుగను మహిళలు తొమ్మిదిరోజుల పాటు ఘనంగా నిర్వహిస్తారు. మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మ, రెండవరోజు అటుకుల బతుకమ్మ, మూడవ రోజు ముద్దపప్పు బతుకమ్మ, నాల్గవరజు నానబియ్యం బతుకమ్మ, ఐదవ రోజు అట్ల బతుకమ్మ, ఆరవరోజు అలిగిన బతుకమ్మ, ఏడోరోజు వేపకాయ బతుకమ్మ, ఎనిమిదవ రోజు వెన్నముద్దల బతుకమ్మ, తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మ నిర్వహించి నిమజ్జనం చేస్తారు.

## సీఎం సభను విజయవంతం చేయాలి

*బచ్చన్నపేట, అక్టోబరు 14 (ప్రభాతవార్త) :*



ఈనెల 16న జనగామలో నిర్వహించే బీఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయాలని రైతుబంధు జనగామ జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి శనివారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంలోని 26గ్రామాల నుంచి ప్రజలు, కార్యకర్తలు, నాయకులు పెద్దఎత్తున తరలివచ్చి సీఎం సభను విజయవంతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో బచ్చన్నపేట సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, యూత్ మండల అధ్యక్షులు వడ్డేపల్లి ఉపేందర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు షబ్బీర్, గ్రామశాఖ అధ్యక్షులు గంధమల్ల నరేందర్, నాయకులు సిద్దారెడ్డి, ముసిని రాజు, సందీప్, సురేష్ పాల్గొన్నారు.

## ఓటమిభయంతోనే ప్రతిపక్షనాయకులపై కేసులు

*దేవరుప్పుల, అక్టోబరు 14 (ప్రభాతవార్త) :*



కాంగ్రెస్ పార్టీ నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నందుకు నిరసనగా దేవరుప్పుల మండలకేంద్రంలో జనగామ-సూర్యాపేట ప్రధాన చౌరస్తాలో ముఖ్య అతిథులుగా టీపీసీసీ సభ్యుడు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్, పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, బీఎస్పీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి రాపాక శ్రీశైలం పాల్గొని ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. అఖిలపక్షం నాయకులు అనంతరం దేవరుప్పుల ప్రధాన కూడలి నుంచి స్థానిక పోలీస్‌స్టేషన్‌కు పాదయాత్రగా వెళ్లి ఓయూ జేఏసీ నాయకుడు ఇప్ప పృథ్వి పై పెట్టిన అక్రమ కేసుకు సంబంధించి వివరాలను ఎస్ఐ శ్రావణ్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ మంత్రి దయాకర్‌రావు కక్ష సాధింపు చర్యలు, ప్రతిపక్ష నాయకులను వేధించే చర్యలు మానుకోవాలని, ఎన్నికల కోడ్ వచ్చిన తరువాత బీఆర్ఎస్ నాయకులు టిఫన్ బ్యాగులు పంచుతున్నారని, ప్రజలకు నచ్చచెప్పే విధంగా పృథ్వి అక్కడికి వెళ్లినందుకు అతనిపై అక్రమ కేసులుపెట్టారని, అమాయక గిరిజనుల ఓట్లు దండుకోవాలని చూస్తున్న మంత్రి దయాకర్‌రావు ఇలాంటి రాజకీయాలు మానుకోవాలన్నారు. రానున్న రోజుల్లో ఓటు అనే ఆయుధంతో బుద్ధిచెబుతారని హెచ్చరించారు.

## అంతిమయాత్రలో పాల్గొన్న మంత్రి

*దేవరుప్పుల, అక్టోబరు 14 (ప్రభాతవార్త) :*



మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన కొడకండ్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాషిపాక భిక్షపతి తల్లి బుచ్చమ్మ పరమపదించగా శనివారం తన స్వగ్రామమైన కడవెండిలో అంత్యక్రియలు జరుగగా బుచ్చమ్మ భౌతికదేహానికి మంత్రి దయాకర్‌రావు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొదలైన బతుకమ్మ పండుగ సంబరాలు

*తరిగొప్పుల, అక్టోబరు 14 (ప్రభాతవార్త) :*



పువ్వులను పూజించే గొప్ప పండుగ బతుకమ్మ పండగ, ఆడపడచుల ఔన్నత్యానికి సూచిక, సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగ మండలంలో శనివారం ప్రారంభమైంది. ఎంగిలిపూలను వెదజల్లుకునే అమావాస్య నుంచి తొమ్మిది రోజులపాటు ఆడబిడ్డలు అందరూ కలిసి తీరొక్క పూలు తీరొక్క రంగులతో ఆడుకునే గొప్ప పండుగ. మహిళలు ఎంతో ఇష్టంతో పూలను పేర్చి గౌరమ్మను తీర్చి కోరిన కోరికలు ఫలించాలనే నమ్మకంతో ఈ బతుకమ్మ పండుగను జరుపుకుంటారు. పూలను పూజించి ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మను మండలకేంద్రంలోని పోచమ్మ దేవాలయం ఆంజనేయస్వామి దేవాలయం, భక్తమార్కండేయ దేవాలయం, ప్రధాన కూడళ్లలో ఘనంగా జరుపుకున్నారు.

## టీఎస్‌పీఎస్‌సీ నిర్లక్ష్యంపై రాస్తారోకో

*దేవరుప్పుల, అక్టోబరు 14 (ప్రభాతవార్త) :*

టీఎస్‌పీఎస్‌సీపై రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం వల్ల రాష్ట్రంలో విద్యార్థి యువజన వర్గాలు తీవ్ర నిరాశలో కూరుకపోయారని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు సింగారపు రమేష్ అన్నారు. శనివారం దేవరుప్పుల మండలకేంద్రంలో సీపీఎం, సీపీఐ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో టీఎస్‌పీఎస్‌సీ నిర్లక్ష్యంపై రాస్తారోకో చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరు విద్యార్థులకు, యువతకు మద్దతుగా నిలువాలని కోరారు. సీపీఐ మండల కార్యదర్శి జీడి ఎల్లయ్య, సీపీఎం మండల నాయకులు పయ్యావుల భిక్షపతి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పడమటింటి నర్సింహులు, సీపీఎం నాయకులు యాదిరెడ్డి, గొడిశాల రాములు, అనిల్‌చౌహాన్ పాల్గొన్నారు.

## ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు షురూ

*బచ్చన్నపేట, అక్టోబరు 14 (ప్రభాతవార్త) :*

ఆడపడుచులందరూ సంబరంగా జరుపుకునే వేడుక బతుకమ్మ.. ప్రకృతిని ఆరాధిస్తూ అనుబంధాలను గుర్తుచేస్తూ సాగే పూల ఉత్సవం బతుకమ్మ. తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని చాటిచెప్పే కమనీయ దృశ్యం బతుకమ్మ. తెలంగాణకే ప్రత్యేకమై విశ్వవ్యాప్తంగా గుర్తింపు పొందిన బతుకమ్మ వేడుకలు శనివారం నుంచి ప్రారంభమయ్యాయి. బతుకమ్మ వేడుకలను తొమ్మిదిరోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత ఘనంగా జరుపుకుంటారు. బతుకమ్మ సంబరాలు పిత్ర అమావాస్యనాడు ప్రారంభమై తొమ్మిదిరోజులపాటు సాగుతాయి. ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమయ్యే ఈ సంబరాలు సద్దుల బతుకమ్మతో ముగుస్తాయి. ఈ తొమ్మిదిరోజుల పాటు మహిళలు ప్రకృతిలో దొరికే రకరకాల పూలతో బతుకమ్మలను పేర్చి ఆడి అంత్యత భక్తిశ్రద్ధలతో గౌరీదేవిని పూజించి అందరు సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని కోరుకుంటారు.



## హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించిన అధికారులు, ప్రజాప్రతినిధులు

*జనగామ, అక్టోబరు 14 (ప్రభాతవార్త) :*

బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం జనగామ జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగసభకు రాష్ట్ర సీఎం హాజరవుతుండడంతో గీతానగర్‌లో నిర్వహించే బహిరంగ సభ ప్రాంగణంతోపాటు హెలిప్యాడ్ ప్రాంతాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శనివారం అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈసందర్భంగా బారికేడ్ల ఏర్పాటు, బహిరంగసభ వేదిక, సభకు వచ్చే ప్రజలు వచ్చిపోయే మార్గాలు, అలాగే వీఐపీ మార్గాలు, నిర్మాణం తీసుకోవాల్సిన జాగ్రత్తలు పోలీసులు బందోబస్తు మొదలైన అంశాలపై పోలీస్ కమిషనర్ అధికారులకు పలు సూచనలు చేశారు. అంతకుముందుగా వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారి వెస్ట్‌జోన్ డీసీపీ కార్యాలయానికి విచ్చేసిన పోలీస్ కమిషనర్‌కు డీసీపీ సీతారాం, ఏసీపీ దేవేందర్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్



ఎలబోయిన శ్రీనివాస్ పుష్పగుచ్ఛాలను అందచేసి స్వాగతం పలికారు. బందోబస్తు ఏర్పాట్లనుపరిశీలించిన వారిలో క్రైం డీసీపీ దాసరి మురళీధర్, అదనపు డీసీపీ సంజీవ్, ఏసీపీలు జితేందర్‌రెడ్డి, రమేష్‌కుమార్‌తోపాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

- హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన మంత్రి..:

16న సీఎం కేసీఆర్ జనగామ నియోజకవర్గ ప్రజా ఆశీర్వాదసభలో భాగంగా హెలిప్యాడ్ పనులను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జనగామ ఎమ్మెల్యే, టీఎస్ఆర్టీసీ చైర్మన్ ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో జనగామ పట్టణ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి వారి వారకళ్యాణం



*చిల్పూర్, అక్టోబరు 14 ప్రభాతవార్త :*
చిల్పూర్ మండలం వెంకన్న సన్నిధిలో వేదమంత్రోచ్ఛరణలతో అంగరంగవైభవంగా శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి వారి వారకళ్యాణంను శనివారం అర్చకులు నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కళ్యాణాన్ని తిలకించేందుకు వివిధ గ్రామాలు, పట్టణాల నుంచి అధికసంఖ్యలో భక్తులు హాజరై కన్నుల పండువగా తిలకించారు. కళ్యాణం అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో అన్నదాతలు స్టేషన్‌ఘన్‌పూర్ వాస్తవ్యులు కటికనేని ప్రవీన్ తల్లి కీర్తిశేషులు కటికనేని వైదేహి పేరున అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మిప్రసన్న, అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, కమిటీ సభ్యులు, ముఖ్య అర్చకులు బి.రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది రమేష్, విశాల్, రాజశేఖర్, వీరన్న పాల్గొన్నారు.

# సామాజిక సేవతోనే మానసిక సంతృప్తి కలుగుతుంది

## 66వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాపిశెట్టి శ్రీధర్

*హసన్‌పర్తి అక్టోబర్ 14 ప్రభాతవార్త:*



సామాజిక సేవ బాధ్యతతోనే ఆత్మ సంతృప్తి కలుగుతుందని 66వ డివిజన్ బిఆరెస్ పార్టీ అధ్యక్షులు పాపిశెట్టి శ్రీధర్ అన్నారు. శనివారం తన జన్మదినం సందర్బంగా డివిజన్ నాయకుల ఓదెల ప్రవీణ్, కుంభాకర్ అరవింద్, నల్ల కిరణ్ లతో కలిసి భీమారంలోని లార్డ్ వృద్ధాశ్రమంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్మహించాడు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సామజిక బాధ్యతతో ఇతరులకు చేయూతను ఇవ్వడం, పేదవారి కడుపు నింపడం అదృష్టంగా భావిస్తునని ఈ సందర్భంగా సహఖరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమన్వమ కమిటీ సభ్యులు బోడ యుగంధర్, ఇమ్మడి రాజేందర్, డివిజన్ యూత్ అధ్యక్షులు వల్లాల శ్రీకాంత్ గౌడ్, పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు కేదాసీ రాకేష్, దుబ్బాల భాస్కర్, యూత్ సభ్యులు నలిగేటి అనిల్ కుమార్ యాదవ్, గోపరాజు రాజ్ కుమార్, వేల్పుల సాయికుమార్, యాదవ్, కుక్కల జ్ఞానేశ్వర్, పాపిశెట్టి వినయ్, చెంగిల్లినరేష్, మరియు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు సోషల్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని ఆదుకోవాలి

*దుగ్గొండి, అక్టోబర్ 14, ప్రభాతవార్త*
మండలంలోని బిక్కాజిపల్లి గ్రామానికి చెందిన మర్రిప్రవళిక గ్రూప్-2 పరిక్షలు వాయిదపడ్డ కారణంగా ఆత్మహత్య చేసుకుంది. దీనికి నిరసన కాంగ్రెస్ పార్టీ, బీఎస్పి బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో గిర్నిబావి వరంగల్ నర్సంపేట ప్రధానరహదారిపై బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి బీఎస్పి పార్టీ నియోజకవర్గ ఇంచార్జి డా.గుండాల మధన్‌కుమార్ మాట్లాడుతూ మృతిచెందిన మర్రి ప్రవళిక కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆదుకోవాలన్నారు. ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం మాయమాటలతో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఇంటికో ఉద్యోగం వస్తుందని ఒక్కరికి కూడా ఉద్యోగం వస్తలేదన్నారు. నిరసన తెలిపిన కేయూ విద్యార్థులను వెంటనే పోలీసులు వదిలి పెట్టాలన్నారు. ఉద్యోగాలు లేక విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్న పాలకులు మాత్రం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అనంతరం దుగ్గొండి పోలీసులు చొరవతో ధర్నాను విరమింపచేశారు. ఈ కార్యక్రమంలో తక్కళ్లపల్లి రవీందర్‌రావు, హింగోళి రాజేశ్వర్‌రావు, హింగోళి రాజేశ్వర్‌రావు, చెన్నూరికిరణ్‌రెడ్డి, ఎర్రల్ల బాబు, నర్సింగరావు, సాంబయ్య, సాంబయ్య, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.



# హస్తం గూటికి ముదిగొండ నాయకులు

*నెక్కొండ, అక్టోబర్ 14, ప్రభాతవార్త*



నెక్కొండ మండలం ముదిగొండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు శనివారం నర్సంపేట మాజీ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి సమక్షంలో దాదాపు 20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో ఎడ్ల నర్సయ్య, చెవ్వ సూరయ్య, చెవ్వ సంపత్, చెవ్వ వినయ్, ఆరె పెద్ద రవి, ఆరె రాజాలు, ఆరె మొగిళి, అణుముల పెద్ద నరిసింహారెడ్డి, అనుముల చిన్న నరసింహారెడ్డి, జాటోతు రాజన్, జన్ను నర్సయ్య, ఎట్ల సత్తయ్య, అస్తయ్య, ఆరె పెద్ద రాజ్యాలు, నరిగె రాజ్‌కుమార్, నరిగె మల్లయ్య, ఎర్ర మల్లయ్య, వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో రోజు రోజికి కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరుగుతుందన్నారు. విజయభేరి సభలో సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను గడపగడపకి అందిస్తామని తెలిపారు. ఈ తెలంగాణ ఏర్పడిన తర్వాత దొరల ప్రభుత్వం రాష్ట్రాన్ని లూటి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, నెక్కొండ పట్టణ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రావుల మహిపాల్‌రెడ్డి, ముదిగొంగ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనుముల శ్రీధర్‌రెడ్డి, భూమని మదు, ఇంతల రగు, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన ఎంగిలిపూల బతుకమ్మ

*నల్లబెల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త*



తెలంగాణ ఆడపడుచులకు ఆరాధ్య పండుగ పూలనే దేవుడుగా కొలిచే అర్ధమైన పండగ బతుకమ్మ ఈ తెలంగాణ బతుకమ్మ పండుగ శనివారం పితృ అమావాస్య రోజు ప్రారంభమై తొమ్మిది రోజుల పాటు ఘనంగా మహిళలు కోలాటాలు తెలంగాణ పాటలు బతుకమ్మ పాటలు తెలంగాణ సంస్కృతిని ఉట్టిపడేలా గుర్తు తెచ్చే ఆటపాటలతో ఘనంగా జరుపుకుంటారు. ఈ నేపథ్యంలో మండలంలోని అన్ని గ్రామాలలో బతుకమ్మ పండుగ కోలాహలనం కన్నుల పండగగా కనిపించింది. మహిళలు చిన్నారులు వేకువ జామునుండే తంగేడు గునుగు పూలు తదితర పూలు ప్రాతులు సేకరించడం నిమగ్నమై మొదట ఇంట్లోనే బతుకమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి కుటుంబ సభ్యులు సంతోషంగా గడుపుకుంటారు. అనంతరం ఆయా గ్రామాల బొడ్రాయిల వద్ద హనుమాన్ దేవాలయాల వద్ద బతుకమ్మలను ఒకేచోట ఆటపాటలతో జరుపుకున్నారు. మొత్తంగా ఈ కార్యక్రమంలోని బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ ఆటను ప్రారంభించారు.

## పాలకుర్తి వార్త

# కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

*దేవరుప్పుల, అక్టోబరు 14 ప్రభాతవార్త :*



సీఎం కేసీఆర్ అమలుచేసిన సంక్షేమ పథకాలో దేశ ప్రజల దృష్టి కేసీఆర్ వైపు మళ్లిందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలంలోని మన్‌పహాడ్ గ్రామానికిచెందిన కాంగ్రెస్‌పార్టీ మాజీ సర్పంచ్ దావుల వెంకన్న, నాయకులు జోగు పరుశరాములు, దొంతోజు పరిపూర్ణాచారి డి.యాదగిరి శనివారం బీఆర్ఎస్ మండల ముఖ్యనాయకులు ఏల సుందర్ ఆధ్వర్యంలో తన స్వగృహంలో మంత్రి దయాకర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా మంత్రి వారికి పార్టీకండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్‌గౌడ్, జిల్లానాయకులు పల్లాసుందర్‌రాంరెడ్డి, మండలపార్టీ ప్రధాన కార్యదర్శి చింతరవి, సీనియర్ నాయకులు జోగు సోమనర్సయ్య, మన్‌పహాడ్ గ్రామపార్టీ ప్రధాన కార్యదర్శి జోగు వీరస్వామి, మండల యూత్ అధ్యక్షులు బానోతు నవీన్‌నాయక్, ప్రధాన కార్యదర్శి జోగు ఐలుమల్లు, దేవరుప్పుల మాజీ సర్పంచ్ చింత యాదగిరి, నాయకులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

*వరంగల్ అక్టోబర్ 14 ప్రభాతవార్త:*



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మహానగరం శాఖ ఆధ్వర్యంలో నయిమ్ నగర్ గీతాంజలి డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ వేడుకలకు విద్యార్థులందరూ పాల్గొని బతుకమ్మ ఆడుతూ సంబరాలు విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వరంగల్ మహానగర్ నగరకార్యదర్శి ఆరేపల్లి సుజిత్ మాట్లాడుతూ తెంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత బతుకమ్మకు ప్రాధాన్యత పెరిగిందని అలాగే సాస్కృతి సంప్రదాయాలు కాపాడుకునే విధంగా విద్యార్థులందరూ అవగాహన కల్పించాలని అలాగే ప్రతి ఒక్కరు కూడా పాటించి ఆచరణలో ఉంచాలని తెలియజేశారు. విద్యార్థులందరికీ బతుకమ్మ పండుగ దసరా శాభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అరుణ్ విభాగ్, గర్ల్స్ ఇంచార్జ్ బిందు, జోనల్ ఇన్చార్జ్ మనోజ్, కీర్తి రాహిత్య, అప్స, రాకేష్, హరిచరణ్, భరత్, రాజ్ కుమార్, రేవంత్ సతీష్, తిరుపతి, అంజన్ తదితరులు పాల్గొన్నారు.

# బైరంపల్లి గ్రామాలలో ఇంటింటి ప్రచారం

*హసన్‌పర్తి అక్టోబర్ 14 ప్రభాతవార్త:*
మండల కేంద్రంలోని సిద్దాపురం హెచ్సీఎస్ తండా బైరంపల్లి గ్రామాలలో బిఆరెస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆరూరి రమేశే ను గెలిపించాలని టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోకసారి అధికరంలోకి తీసుకురావడం కోసం ప్రజలందరూ ఒక తాటి మీదికి వచ్చి టిఆర్ఎస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జడ్పిటిసి మాజీ జెడ్పిటిసి వైస్ ఎంపీపీ యూత్ అధ్యక్షులు మండల పార్టీ అధ్యక్షులు టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు స్థానిక సర్పంచులు ఎంపీటీసీలు టిఆర్ఎస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు స్థానిక టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు వివిధ అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# సంబరాల నడుమ ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

*భూపాలపల్లి, అక్టోబర్14, ప్రభాతవార్త:* జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను మహిళలు, యువతులు అత్యంత కన్నుల పండవగా జరుపుకున్నారు. ఉదయం నుండే పట్టణంలోని ప్రధాన రోడ్డులోని అంబేద్కర్ సెంటర్, గణేష్ చౌక్, జయశంకర్ సెంటర్‌ల వద్ద పలు రకాల పూలు బంతి, చామంతి, పూలు, గుమ్మడి ఆకులు, తంగేడు పూవు, ఇతర రక రకాల పూల విక్రయాలతో కిక్కిరిసిపోయింది. మహిళలు, యువతులు పూలకు సంబందించిన సామాగ్రిని కొనుగోలు చేసేందుకు తహతహలాడారు. కాగా కోల్‌బెల్ట్ ప్రాంతం కావటంతో రకరకాల పూలను అధిక ధరలకు అమ్మి సొమ్ము చేసుకున్నారు. పలు రకాల విక్రయాలతో ఆయా ప్రాంతాలు సందడిగా మారాయి. బతుకమ్మ తయారీకోసం సామాగ్రిని కొనుగోలు చేసుకున్న మహిళలు ఉపవాస దీక్షలో అత్యంత నిష్ఠగా పేర్చి తమ భక్తిని చాటారు. ఎంగిలిపూల బతుకమ్మ సందర్భంగా పలు సింగరేణి కాలనీలతో పాటు ఇతర ప్రాంతాల్లో



మహిళలు, యువతులు సాయంత్రం ఏర్పాటు చేసిన ప్రదేశాల్లో ఆటలాడారు. పట్టణంలోని పలు కాలనీలలో మహిళలు బతుకమ్మ ఆటను సంబరాల మధ్య ఆడుకున్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఇందుకోసం పలు చోట్ల ఫ్లడ్ లైట్లు, కాంతులతో కలిగిన లైట్లను ఏర్పాట్లు చేసింది. ఫ్లడ్ లైట్ల మధ్య బతుకమ్మలను పెట్టి మహిళలు ఆటలాడి పాటలు పాడి పండగను జరుపుకున్నారు. పట్టణంలోని సుభాస్‌కాలనీ, మిలినియం క్వార్టర్స్, రెడ్డికాలనీ, కారల్‌మార్క్స్‌కాలనీ, టిటు క్వార్టర్స్, అంబేద్కర్ స్టేడియం, హనుమాన్ దేవాలయం, అయ్యప్ప దేవాలయం, రామాలయం, క్రిష కాలనీల వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాల మధ్య మహిళలు, యువతులు, చిన్నారులు ఎంగిలిపూల బతుకమ్మను అత్యంత కన్నుల పండువగా జరుపుకున్నారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల బోనస్ చెల్లించాలి

*కోల్‌బెల్ట్, అక్టోబర్14, ప్రభాతవార్త*



సింగరేణిలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల వాటా బోనస్‌ను చెల్లించాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టియు) రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రగిరి శంకర్, ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భూపాలపల్లి ఏరియాలోని కేటికే 8, గెస్ట్‌హౌజ్‌లో కాంట్రాక్ట్ కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలో 2222 కోట్ల లాభాలు రాగా అందులో సింగరేణి కార్మికులకు 711 కోట్లు లాభాల వాటాను ప్రకటించటం జరిగిందన్నారు. సింగరేణి ఉత్పత్తిలో ప్రధాన పాత్ర పోషించే కాంట్రాక్ట్ కార్మికులకు సైతం బోనస్‌ను అందజేయాలన్నారు. ఈ విషయంలో కార్మిక సంఘాలు సింగరేణి డైరెక్టర్‌ను కలిసి బోనస్ ఇవ్వాలని కోరటం జరిగిందని అన్నారు. పర్మినెంట్ కార్మికుల మాదిరిగా ఉత్పత్తి విషయంలో పనిచేస్తున్న కార్మికులు తక్కువ వేతనం తీసుకుంటూ ఎక్కువ పనిచేస్తున్నందున కనీసం బోనస్‌ను అందజేయాలని కోరారు. బోనస్ చెల్లించాలని సింగరేణి వ్యాప్తంగా కాంట్రాక్ట్ కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క, మల్లేష్, శ్యామల, శంకర్, మల్లేష్, లక్ష్మక్క, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఐఎన్‌టియుసి సమావేశం

*కోల్‌బెల్ట్, అక్టోబర్14, ప్రభాతవార్త*

భూపాలపల్లి పట్టణంలోని ఐఎన్‌టియుసి కార్యాలయంలో ఆదివారం సాయంత్రం 4 గంటలకు బ్రాంచీ కమిటీ సమావేశం నిర్వహించటం జరుగుతుందని బ్రాంచీ వైస్ ప్రెసిడెంట్ జోగ బుచ్చయ్య శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంకు ఐఎన్‌టియుసి కేంద్ర కమిటీ, బ్రాంచీ కమిటీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## ఘనంగా ప్రారంభమైన బతుకమ్మ వేడుకలు

*చెన్నారావుపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త*

బతుకమ్మ వేడుకలు మండలంలో శనివారం ఎంతో వైభవంగా ప్రారంభమయ్యాయి. తెలంగాణ ఆచార సాంప్రదాయానికి ఆడపుడుచులకు అత్యంత ఇష్టమైన బతుకమ్మ వేడుకలు తొమ్మిది రోజులు కొనసాగనున్నాయి. తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మతో వేడుకలు ప్రారంభమయ్యాయి. గ్రామాల్లోని యువతులు మహిళలు పిల్లలు సంప్రదాయబద్ధంగా తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మతో సమీపంలోని ఆలయాల వద్దకు తరలివెళ్లారు. బతుకమ్మ పాటలు పాడుతూ సందడి చేశారు. ఇందుకోసం ఆయా గ్రామాల్లో తగిన ఏర్పాట్లు చేపట్టారు.



## ఘనంగా చెల్పూర్ సర్పంచ్ మధుసూదనారావు జన్మదిన వేడుకలు

*గణపురం, అక్టోబర్ 14, ప్రభాతవార్త*

మండలంలోని చెల్పూర్ గ్రామ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు జన్మదిన వేడుకలను చెల్పూర్ రెండవ ఎంపిటీసీ చెన్నూరి రమాదేవి-మధూకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చెల్పూర్ బస్టాండ్ సమీపంలో ఎంపిటీసీ రమాదేవి-మధూకర్ సర్పంచ్ మధన్నకి శాలువాతో ఘనంగా సన్మానం చేసి కేక్ కట్ చేసి ప్రజలకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం జిల్లాకేంద్రంలోని అమృత వర్షిణి వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు భోజనం పెట్టి పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోతె కరుణాకర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ పొరెడ్డి పూర్ణచంద్రా రెడ్డి, ఉపసర్పంచ్ ఎండి రజియా, శివాలయం టెంపుల్ చైర్మన్ అయిత రమేష్, మాజీ సొసైటీ చైర్మన్ పిన్నింటి మాధవరావు, వర్తక సంఘం అధ్యక్షుడు వీరమనేని శ్రీనివాస్, టీఆర్వీకేఎస్ రాష్ట్ర నాయకులు వావిలాల తిరుపతి, బీరెల్లి రాజు, తెలంగాణ ఉద్యోగులు వీరాచారి రమేష్, శ్రీనివాస్, సుధాకర్, రాజయ్య, కళ్లెపు రవీందర్, సొసైటీ డైరెక్టర్ బాపురావు, శంకర్, సోషల్ మీడియా హఫీజ్, రాజు, బిఆర్ఎస్ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో మొదలైన బతుకమ్మ సంబరాలు

### -మొదటిరోజు ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ

*గణపురం, అక్టోబర్ 14, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో ఆడపడుచులు రంగురంగు పూలతో ఘనంగా నిర్వహించుకునే సద్దుల బతుకమ్మ వేడుకలు శనివారం నుండి ప్రారంభమయ్యాయి. మండలంలో మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ప్రతి గ్రామంలో మహిళలు తంగేడు, టేకు, బంతి రకరకాల పూలతో బతుకమ్మను పేర్చి గౌరమ్మకు ప్రత్యేక పూజలు నూతన వస్త్రాలు ధరించి బతుకమ్మ వద్ద ఆటపాటలను నిర్వహించుకున్నారు. గణపురం మండలకేంద్రంలోని రామాలయంలో మహిళలు, యువతులు, పిల్లలు పెద్ద ఎత్తున తరలి వచ్చి డీజే, ఆటపాటల, కోలాటాల మధ్య ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. వేడుకల వద్ద మహిళలకు సర్పంచ్, ఆలయ కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో సౌకర్యాలను ఏర్పాటు చేశారు.

## ఘనంగా బతుకమ్మ వేడుకలు

*మొగుళ్లపల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త*

మండలంలో బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. తీరొక్క పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలు ఆట స్థలాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్న, పెద్ద తేడా లేకుండా మహిళలు ఆడి పాడారు. గ్రామాల్లో బతుకమ్మ ఆడే స్థలాల్లో ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు.

# ఎన్నికల్లో బీజేపీని ఆదరించండి

*భూపాలపల్లి, అక్టోబర్14, ప్రభాతవార్త*

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ పార్టీని ఆదరించి గెలిపించాలని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 02లో శనివారం ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. కేంద్రంలోని నరేంద్రమోడి ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులను వెచ్చించి అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు పరుస్తుండగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ పథకాలను నీరు కారుస్తూ పథకాల పేరు మార్చుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్యం కోసం కేంద్రం ఆయుష్మాన్ భారత్‌ను ప్రవేశపెట్టి ఐదు లక్షలతో ప్రతి ఒక్క కుటుంబానికి ఆరోగ్య పథకంను అమలు చేయగా సీఎం కేసీఆర్ ఆరోగ్యశ్రీ పథకం కిందకు తీసుకువచ్చి బొమ్మ వేసుకొని ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో సీఎం పాలన చూస్తే



కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేసుకుంటుందని, కేంద్రం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు అందకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం అడ్డుకుంటుందని అన్నారు. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలు గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వాలు రావటం ఖాయమని అన్నారు. భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి తన స్వార్ధ ప్రయోజనం కోసం పార్టీ మారడని, తన సొంత ఆస్తులను కాపాడుకోవటం కోసం పార్టీ మారరని, నియోజక వర్గంలో ప్రజా సంక్షేమంను విస్మరించి ఎన్నికలు దగ్గర పడగానే వివిధ పథకాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. గణపురం మండలం మైలారం వద్ద ఎంఎల్ఏ ఫామాయిల్ తోటల కోసం భూమిని కేటాయించుకున్నారని, అర్హత కలిగిన పేదలకు మాత్రం ఇండ్ల పంపిణీ చేపట్టడం లేదని అన్నారు. బిఆర్ఎస్ గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేదని, పేదలకు ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూం ఇండ్లు, దళితులకు మూడు ఎకరాల భూమి వంటి అనేక హామీలను విస్మరించారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న బీజేపీని ఆదరించి గెలిపించాలని కార్మికులను కీర్తిరెడ్డి కోరారు. ఈ సమావేశంలో బ్రాంచీ ఉపాధ్యక్షుడు అప్పాని శ్రీనివాస్, నాయకులు శ్రీనివాస్, ఎరుకల గణపతి, గీస సంపత్‌కుమార్, మండల రఘునాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయాలకు ప్రతీక

మరిపెడ, అక్టోబర్14, ప్రభాతవార్త

తెలంగాన సాంస్కృతిక సాంప్రదాయాలకు అద్దంపట్టి ప్రతి తెలంగాణ మహిళ సగర్వంగా ఆడుకునే ఆటవిడుపు పండుగ బతుకమ్మ పండుగ. ఎంగిలిపూల బతుకమ్మ భాద్రపద మాసం మహాలయ అమావాస్య రోజు ప్రారంభమై ఎనిమిది రోజుల పాటు ఆడపడుచుల నీరాజనాలు అందుకొని తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మతో సాగిపోయే పండుగ బతుకమ్మ పండుగ. ఈ పండుగను పురస్కరించుకొని శనివారం మున్సిపాలిటి కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో మహిళలు తీరొక్క పూలతో తంగేడు, గుమ్మడి, గునుగు, కట్లబంతి, చామంతి వంటి పూలతో బతుకమ్మను పేర్చి ఊరి చివరకు తీసుకెళ్లి బతుకమ్మల చుట్టూ చేరి చప్పట్లతో వలయంగా తిరుగుతూ ఒక్కొక్క పువ్వేసి చందమామ, ఒక్కజాము ఆయ చంద మా మ.. శ్రీలక్ష్మి నీమహిమలు గౌరమ్మ.. చిత్రమై పోతున్నమ్మా.. తూర్పున తులసి వర్షం కురిసే ఉయ్యాల్లో పోయిరా బతుకమ్మ పోయిరావమ్మ అంటూ పాటలు పాడారు. ఆయా గ్రామాలలో ఆచారాన్ని బట్టి చెరువులు, కుంట లకు తీసుకెళ్లి సంబరంగా సంధ్యాసమయానికి ముందు ఆడి ఆ తర్వాత చెరువులలో నిమజ్జనం చేశారు.

### ఎంగిలి పూలబతుకమ్మ సంబురం

గార్ల, అక్టోబర్14 ప్రభాతవార్త:

దసరా నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా మొదటి రోజైనా శనివారం మండలంలో ఆడపడుచులు తీరొక్క పువ్వులతో బతుకమ్మను పేర్చి ఎంగిలి పూలబతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. మండంలోని అన్ని గ్రామాలలో మహిళలు, ఆడపడుచులు బతుకమ్మ సంబరాలలో మునిగినారు. తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ వేడుకలు మండలంలో శనివారం ప్రారంభమైన ఎంగిలి





పూలబతుకమ్మ నుండి నవరాత్రులు బతుకమ్మ వేడుకలు వైభవంగా జరుపుకొనుటకు మహిళలు అత్యుత్సాహంగా సన్నాహాలు చేసారు. కొత్తగా పెండ్లి అయన ప్రతిఆడపడుచు, కొత్తపాత ఆడపడుచులు అత్తవారింటి నుండి తమ పుట్టింటికి వచ్చారు. ఒకరోజు ముందుగా ప్రకృతి వరంగా ఈకాలంలో అడివిలో అరుదుగా పూసే తంగేడు, గునుగుపూలు, గుమ్మడిపూలు, సీతమ్మజడపూలు, మందారపూలు, బీరపూలు, గోరంటపూలు, రుద్రాక్షపూలు, తీరొక్క రకాల పూలతో బతుకమ్మలను పేర్చి ఊరులోని మహిళలందరు ఒకచోటకు చేరి బతుకమ్మ అటలు ఆడటం జరుగుతుంది. మండల కేంద్రంలో మొదటి రోజు మహిళలు మద్యాహ్నాం కడుపుకు ఎంగిలిపడి ఒకరోజు ముందుగా సేకరించిన తీరొక్క పూలతో ఎంగిలి బతుకమ్మను పేర్చి మహిళలు, ఆడపడుచులు ప్రతిఇంటినుండి పేర్చిన బతుకమ్మను నెత్తిన పెట్టుకుని సాయంకాలం స్థానిక శివాలయంలో చేరుకుని ఒకచోట బతుకమ్మలు చేర్చి బతుకమ్మ.. బతుకమ్మ.. ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ.. ఉయ్యాలో అంటు మహిళలు బతుకమ్మపాటలు, ఆటలు, కోలాటాలుఆడి అన్నిబతుకమ్మలను శివుణివద్దకు చేర్చి ఘనంగా ఎంగిలి బతుకమ్మను పూర్తిచేసారు. గ్రామపంచాయితీ ఆద్వర్యంలో సర్పంచ్ అజ్మీరా బన్సిలాల్ బతుకమ్మల వద్ద మహిళలకు ఏలాంటి ఇబ్బందుల తలేత్తకుండా కరెంట్ దీపాలతో భారి ఏర్పాట్లు చేసి పర్యవేక్షించారు. అనంతరం ఆయన బతుకమ్మ పండుగ విశిష్టత గూర్చి వివరించారు. ఎస్సై బాణోత్ వెంకన్న పోలీస్, మహిళా పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ కందునూరి ఉమామహేశ్వరావు, వార్డు సభ్యులు తోడేటి శ్రీనివాస్, అధికసంఖ్యలో మహిళలు, పంచాయితీ సిబ్బంది, పిల్లలు, యువతీయువకులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణ ఎస్పి సంగ్రామ్ సింగ్ జి పాటిల్

మహబూబాబాద్, అక్టోబర్14, ప్రభాతవార్త



ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణ జరుగాలని జిల్లా ఎస్పి సంగ్రామ్ సింగ్ జి పాటిల్ అన్నారు. ఎన్నికల దృశ్య శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో అంతర్‌జిల్లా సమన్వయ సమావేశం నిర్వహించారు. అంతర్‌జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు, వాహనాల రాకపోకల గురించి చర్చించినట్లు తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో ములుగు, మహబూబాబాద్ జిల్లాల సరిహద్దుల్లో మావోయిస్టుల నుండి ఇలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన నిఘా, పోలీస్ గస్తి ఏర్పాట్లపై సమీక్షించినట్లు తెలిపారు. రూ.50వేల కంటే ఎక్కువ మొత్తంలో నగదు రవాణా, మద్యం, మాదకద్రవ్యాల నియంత్రణ కోసం సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల నిర్వహణ, తనిఖీలపై చర్చించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ములుగు ఎస్పి గౌస్ ఆలం, ఏఎస్పి అశోక్‌కుమార్, ఏటూరు నాగారం ఏఎస్పి సంకీర్త్ సిరిశెట్టి, మహబూబాబాద్ అడిషనల్ ఎస్పి జోగుల చెన్నయ్య, డిఎస్పి తీర్థాల సత్యనారాయణ పాల్గొన్నారు.

## భారాస గెలుపు కోసం ఆహర్నిశలు కృషిచేయాలి



మహబూబాబాద్, అక్టోబర్14, ప్రభాతవార్త

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బారాస పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు ఆహర్నిశలు కృషిచేయాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. శనివారం మున్సిపాలిటి పరిధిలోని 1వ వార్డు ఈదులపూసపల్లి గ్రామంలో బూత్‌స్థాయి కమిటీ సమావేశం నిర్వహించి దిశానిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికలు సమీపిస్తున్న వేళ వివిధ పార్టీల నాయకులు మాయమాటలు చెప్పడానికి వస్తుంటారని వారి మాటలు ఎవరు నమ్మవద్దన్నారు. సిఎం కేసిఆర్ నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్రంలో అందరికి సమన్యాయం జరుగుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్‌పార్టీకి అండగా ఉండి బారి మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, సీనియర్ నాయకులు మార్నేని వెంకన్న, పార్టీ పట్టణ అధ్యక్షుడు గద్దె రవి, యూత్ అధ్యక్షులు యాళ్ల మురళీధర్‌రెడ్డి, ఇంచార్జ్ సుదగాని మురళిగౌడ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ విద్యార్థినిది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్14, ప్రభాతవార్త

గ్రూప్-2 పరీక్ష వాయిదా పడిందని మనస్తాపానికి గురై హైద్రాబాద్‌లోని అశోక్‌నగర్‌లో ప్రైవేట్ హాస్టల్‌లో ఆత్మహత్య చేసుకొని చనిపోయిన ప్రవళికది ఆత్మహత్య కాదని ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని విద్యార్థి సంఘాల నాయకులు మండిపడ్డారు. శనివారం అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమంలో చేపట్టారు. నాయకులు సోమన్న, కేలోత్ సాయికుమార్, ప్రవీణ్‌లు మాట్లాడుతూ.. రాష్ట్రంలో గత సంవత్సర కాలంలో ఇది 8వ నిరుద్యోగ హత్య అన్నారు. సరైన ప్రణాళిక లేక రాష్ట్రంలో టిఎస్‌పిఎస్‌సి తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాం´న్నారు. పరీక్ష నిర్వహణ లోపభూయిష్టంగా ఉండి దానికి తోడు పారదర్శకంగా నిర్వహించకపోవడంలాంటి వాటివల్ల మళ్లీ మళ్లీ సమయాన్ని పొడిగించడం ద్వారా నిరుద్యోగులు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కోచింగ్ సెంటర్‌లకు లక్షలు వెచ్చించి హాస్టల్స్‌లో వేలాది రూపాయలు ఖర్చుచేసి నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం కనీసం పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలోకి ఆహ్వానించడానికి పొన్నాల ఇంటికి వెళ్లిన కేటిఆర్‌కు విద్యార్థిని మరణిస్తే కనీస భరోసా కల్పించే సమయం లేదా అని వారు ప్రశ్నించారు. మృతురాలి కుటుంబాన్ని ఆదుకో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాకేష్, వనిత, డివినాయక్, మంద శశికుమార్, సూర్యప్రకాష్, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ



కురవి, అక్టోబర్14, ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల్లో ఎంగిలిపూల బతుకమ్మను శనివారం ఆయా గ్రామాల చెరువుకట్టల వద్ద పిల్లలు, ఆడపడుచులు, పెద్దలు ఘనంగా నిర్వహించుకున్నారు.రంగురంగు పూలతో బతుకమ్మను పేర్చి పసుపుతో గౌరమ్మను తయారు చేసి బతుకమ్మ మద్యలో అలంకరించి పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం ఆయా గ్రామాలలో చెరువుకట్టల వద్దకు తీసుకొచ్చిన బతుకమ్మలను ఒక్క దగ్గర పేర్చి బతుకమ్మ పాటలతో ఆడిపాడారు. మహిళలు, పిల్లలు బతుకమ్మ పాటలతో సందడి వాతావరణం నెలకొంది. బతుకమ్మలను చెరువులో వదిలి ఆడపడుచులు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నూతక్కి పద్మానర్సింహరావు, ఎంపిటిసి చిన్నం భాస్కర్, గ్రామ పెద్దలు నాగిరెడ్డి, దామోదర్, రాజునాయక్, కృష్ణమూర్తి, పాల్గొన్నారు.

## పశువుల్లో గాలికుంటు వ్యాధి టీకాలు

కురవి, అక్టోబర్14, ప్రభాతవార్త

సుదనపల్లిలో పశువైద్యశాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాది టీకాలు వేశారు. విద్యార్థినిలు ఎన్.హరిప్రియ, కీర్తన, ప్రవళిక, రికిత, రంజనిలు రూరల్ అవెర్‌నెస్ వర్క్ ఎక్స్‌పీరియన్స్ ప్రొగ్రామ్‌లో భాగంగా జాతీయ కృత్రిమ గర్భదారణ కార్యక్రమంలో పాల్గొని నివేదికలు తయారుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యుడు బి.రాంచంద్, ఇతర పశవైద్యాధికారులు, రైతులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలసిన నూతన ఎస్పి

మహబూబాబాద్, అక్టోబర్14, ప్రభాతవార్త



మహబూబాబాద్ జిల్లా నూతన ఎస్పిగా బాధ్యతలు స్వీకరించిన సంగ్రామ్ సింగ్ జి పాటిల్ శనివారం ఐడిఓసిలోని కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ శశాంకను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా ప్రారంభమైన ఎంగిలిపూల బతుకమ్మ



మహబూబాబాద్, అక్టోబర్14, ప్రభాతవార్త

బతుకమ్మ పండుగ సందర్భంగా శనివారం మానుకోట పూలవనంలా మారిపోయింది. తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగ రోజున మహిళలు తీరొక్క పూలు తంగేడు, గునుగు, బంతి, చామంతిపూలతో అందంగా అలంకరించి పసుపు కాని గుమ్మడి పూవ్వును గాని చేసి బతుకమ్మ మద్యలో గౌరమ్మను ఉంచుతారు. మహిళలు చిన్నాపెద్ద తారమ్మం లేకుండా కులమతాలకు అతీతంగా అందరు కలసి మేళ తాలాల మద్య పేర్చిన బతుకమ్మలను తమకు దగ్గర్లోని ఆలయాల్లో ఉంచారు. బతుకమ్మల చుట్టూ చేరి బతుకమ్మ పాటలు, ఆటలతో అలరించారు. పట్టణంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో మహిళలు పెద్దఎత్తున బతుకమ్మలతో చేరుకొని పాటలు పాడుతూ బతుకమ్మను ఆడుకున్నారు. ప్రసాదాలను ఒకొరికొకరు పంచుకొని వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. కన్యకాపరమేశ్వరి ఆలయం, రామమందిరంలో, నిజాం చెరువు ప్రదేశాల్లో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు.

## ప్రవళిక ఆత్మహత్య ప్రభుత్వహత్యయే

గార్ల, అక్టోబర్14 ప్రభాతవార్త:

గడిచిన 9యేండ్ల కాలంలో ఉద్యోగాలు భర్తిచేయక నిరుద్యోగులకు నిరాశ మిగిల్చి ఆత్మహత్యలు చేసుకోవడానికి బిఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని ప్రవళిక ఆత్మహత్య ముమ్మాటికి ప్రభుత్వ చేతగాని తనానికి నిదర్శనమని కాంగ్రేస్‌పార్టి మండల కార్యనిర్వహక అద్యక్షులు తాళ్ళపల్లి కృష్ణగౌడ్ ఆరోపించారు. శనివారం కార్యాలయంలో ముఖ్యనాయకుల సమావేశంలో మాట్లాడుతు డిఎస్సి పరీక్షలు వాయిదా పడటంతో మళ్ళి ఎప్పుడు జరుగుతాయో లేదో అని మానసిక ఆందోళనలకు గురై ఆత్మహత్య చేసుకుందని,ఆమే కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలోఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్, శంషాద్‌బేగం, దీకొండ రాము, బాపనపల్లిసుందర్, ఎద్దురవి, హకీం,నానిగౌడ్, తదితరులున్నారు.

ప్రవళిక మనస్థాపానికి గురై ఆత్మహత్యకు చేసుకుందని ఆమే కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమనాయకులు భూక్య నాగేశ్వరావు శనివారం వేర్వేరుగా ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

## 6 గ్యారెంటీలతో ఇంటింటికి ప్రచారం

నెల్లికుదురు, అక్టోబర్ 14, ప్రభాతవార్త



మండలంలోని జామతండాలో కాంగ్రేస్ పార్టీ తక్కుగూడలో ప్రకటించిన 6 గ్యారెంటీలతో కూడిన పథకాలను వివరిస్తూ తండా వాసులకు అవగాహాణ కలిగించినట్లు పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయ్క్ తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.....స్థానిక మహాబాద్ నియోజకవర్గం నుండి కాంగ్రేస్ పార్టీ శాశనసభ అభ్యర్థిగా బరిలో నిలువబోతున్న స్నేహాశీలి, మృధు స్వభావుడు, వైద్య వృత్తిలో పేదలకు ఆదుకుంటూ హక్కును చేర్చుకుంటున్న డాక్టర్ మురళినాయక్ చేతి గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరుతూ కాంగ్రేస్ పథకాలను వివరిస్తు తండా ప్రజలకు అవగాహాణ కలిగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు తండా వాసులు, పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుడంబా స్ధావరాలపై పోలీసుల దాడి : ఎస్సై క్రాంతికిరణ్

నెల్లికుదురు, అక్టోబర్ 14, ప్రభాతవార్త



మండలంలోని టీక్యతండా శివారులో పోలీసుల ఆధ్వర్యంలో గుడంబా స్ధావరంపై దాడిని జరివి ఓ మహిళపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ....మండలంలోని టీక్యతండకు చెందిన గుగులోతు మంగమ్మ వద్ద 50లీటర్ల నాటుసార, 80లీటర్ల బెల్లం పానకం పట్టుకుని ద్వంసం చేయడంతో పాటు ఆమేపై కేసునమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు యాకస్వామి, శ్రీనివాస్, రఘుమోహాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రవళిక ఆత్మహాత్య ప్రభుత్వ హాత్యే

ఇనుగుర్తి, అక్టోబర్ 14, ప్రభాతవార్త

ప్రవళిక ఆత్మహాత్యకు ప్రభుత్వమే బాద్యత వహించాలని, ప్రవళిక ఆత్మహాత్య ముమ్మాటికి ప్రభుత్వ హాత్యయేనని మండల కాంగ్రేస్ అధ్యక్షులు కూరెల్లీ సతీష్ అన్నారు. శనివారం ఈ మేరకు జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు బైరు అశోక్, మండల అధ్యక్షులు సతీష్ ఆద్వర్యంలో మృతురాలు ప్రవళికకు శ్రద్దాంజలి ఘటించి రాస్తారొఖో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ముఖ్యమంత్రి కేసిఅర్‌కు ఎన్నికలపై ఉన్న శ్రద్ద నిరుద్యోగుల జీవితాలపై లేదన్నారు. టిఎస్‌పిఎస్‌సిలో జరుగుతున్న అవకతవుకల వలన పరీక్షలు రాసి తనకు ఉద్యోగం వస్తుందని అశిస్తున్న సమయంలో గ్రూప్..1, గ్రూఫ్..2 పరీక్షలను రద్దు చేయడంతోపాటు గ్రూప్..4పరీక్షలకు సంబందించిన ఫలితాలు ఇవ్వకపోవడంతో నిరుద్యోగులు అందోళనలకు గురౌతున్నారన్నారు. ప్రభుత్వ మోసపూరితమైన పాలనతోనే ఈలాంటి సంఘనలు జరుగుతున్నాయని ఆగ్రహాం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి కాలేరు శివాజీ, కిసాన్‌సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టం మహేందర్, బ్లాక్ కాంగ్రేస్ ఉపాధ్యక్షులు ఇస్లావత్ చందు, బ్లాక్ కాంగ్రేస్ సభ్యులు పడాల కుమార్, జిల్లా నాయకులు బాబురావు, ఇనుగుర్తి పట్టణ ఉపాధ్యక్షులు రాజేందర్‌రెడ్డి, వెంకన్న, జనార్ధన్, సూర్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## కిరాణం షాపుల్లో మద్యం పట్టివేత : ఎస్సై క్రాంతి కిరణ్

ఇనుగుర్తి, అక్టోబర్ 14, ప్రభాతవార్త



మండలంలోని చిన్ననాగారం గ్రామంలోని కిరాణం షాపులపై దాడులు జరిపి మద్యాన్ని పట్లుకున్నట్లు స్థానిక ఎస్సై క్రాంతికిరణ్ తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ...మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన బైరు వెంకటేశ్వర్లు వద్ద 30 కెఎఫ్ బీర్లు, అర్‌ఎస్ స్టాగ్ క్వాటర్లు 06లతోపాటు పొలోజు దివాకర్ షాపులో ఓసి క్వాటర్లు 08, అర్‌ఎస్ క్వాటర్లు 07, ఐబి క్వాటర్లు 06, అర్‌ఎస్ హాఫ్‌లు 04, బిపి హాఫ్‌లు 05, బ్రీజర్లు 06లను పట్టుకుని స్వాధీనం చేసుకుని స్వాధీనం చేసుకునట్లు తెలిపారు.

## బెటాలియన్ ఇన్చార్జ కమాండెంట్‌గా డి.శివప్రసాద్ రెడ్డి

ఖిలా వరంగల్ అక్టోబర్ 14 ప్రభాతవార్త:



ఖిలా వరంగల్ మండలం మామునూర్ నాలుగు ఐదవ బెటాలియన్స్ ఇన్చార్జ్ కమాండెంట్‌గా డి. శివప్రసాద్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. నాలుగో బెటాలియన్ కమాండెంట్ గా విధులు నిర్వహిస్తున్న సిహెచ్ సింధు శర్మ ఐపీఎస్ బదిలీపై కామారెడ్డి ఎస్పిగా వెళ్లడంతో ఆస్థానంలో ఆరవ బెటాలియన్ కమాండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న డి. శివప్రసాద్ రెడ్డి ఇన్చార్జ కామాండెంట్‌గా బాధ్యతలు అప్పచెప్పడంతో విధుల్లో చేశారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమాండెంట్లు జయరాం, వేణుగోపాల్ రెడ్డి, రాంబాబు యూనిట్ డాక్టర్ విజయకుమార్, ఆర్.ఐ లు శోభన్, పురుషోత్తం రెడ్డి, వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, అశోక్, అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజా ఆశీర్వాదసభను విజయవంతం చెద్దాం

### జడ్పి ఛైర్మన్ సుధీర్ కుమార్

### ఇంచార్జీ నాగుర్ల వెంకన్న

ఎల్కతుర్తి అక్టోబర్ 14 ప్రభాతవార్త:



బిజెపి తప్పుడు ప్రచారాలు మానుకోవాలని జడ్పి ఛైర్మన్ సుధీర్ కుమార్ ఇంచార్జి నాగుర్ల వెంకన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్తలు చురుకుగా ఉన్నారని రాష్ట్రంలో అరవై లక్షల ఎకరాల పంటు రైతులు పండిస్తున్నారని అన్నారు. రైతు భీమా రైతు బందుతో పాటు పలు సంక్షేమ పథకాలు రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని అధిక పార్టీని అధిక మెజారిటీతో గెలిపిస్తారని అన్నారు. హుస్నాబాద్‌లో సతీష్ బాబును గెలపించి రాష్ట్రంలో కెసిఆర్ ను ముచ్చటగా మూడోసారి గెలిపించాలని ప్రతి ఇంట్లో కెసిఆర్ సంక్షేమ పథకాలు అందుతున్నాయని అందుకే బిఆర్ఎస్‌ను గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు సమ్మయ్య గౌడ్, సింగిల్ విండో ఛైర్మన్ శ్రీపతి రవిందర్ గౌడ్, మండల పార్టీ ఇంచార్జి శోభన్ కుమార్, భోయిన పల్లి వినోధ్ కుమార్ తనయుడు ప్రతీక్, వైస్ ఛైర్మన్ శేషగిరి, వైస్ ఎంపిపి తంగడ నగేశ్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కడారి రాజు, టిఆర్ఎస్ సీనియన్ నాయకులు గొల్లె మహెందర్, మధన్‌మోహన్‌రావు, వి.మైపాల్ రెడ్డి, హుజురాబాద్ మర్కెట్ కమిటి సభ్యులు మహెందర్, స్థానిక సర్పంచ్ నిరంజన్ కాంట్రాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అల్లంకోండ రాజు, పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## కాంగ్రెస్ మానిపెస్టో దేశం మొత్తానికా, ఓక్క తెలంగాణకేనా

### మంత్రి సత్యవతి రాథోడు

నర్సింహులపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త



కాంగ్రేస్ పార్టీ టిక్కట్ల వ్యవహారంలో బహిరంగ వేలంలో అమ్ముకుంటున్నారని, ఆపార్టీ సీనియర్ నాయకులే అరోపిస్తున్నారని, రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం వెడెక్కిందని, కాంగ్రేస్ మానిపెస్టో దేశం మొత్తానికా, ఒక్క తెలంగాణకేనా అని గిరిజన, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. శనివారం మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ ఇంటికి వెళ్ళి ఆరోగ్య పరిస్దితిపై తెలుసుకుని పరామర్శించారు. నాకు రాజకీయ పునర్జన్మ నిచ్చిన ఈ మండల ప్రజల దీవెనలు ఎన్నడికి మర్చిపోనన్నారు. మఖ్యమంత్రి కేసిఅర్ ప్రజలకు అందించబోతున్న మెనిపెస్టో ఎప్పుడోస్తుందని ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. రాబోవు ఎన్నికల్లో డోర్నకల్ నియోజవకవర్గంలో ఎమ్మెల్యేగా రెడ్యానాయక్ అఖండ మేజారీతో గెలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దంతాలపెల్లి మండల దాట్ల సర్పంచన కొమ్మినేని రవీందర్, ఎండి ఖాజమీయా, నాయకలు శ్రీనివాస్‌రెడ్డి, ఎం రఘు, ఎరనాగి వెంకన్న, బీమా, గండి వెంకట్‌నారాయణ, లక్ష్మిపురం గ్రామ ఉపసర్పంచ్ కుక్కడపు రాము తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి ప్రజా అశీర్వాదయాత్ర

### గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్ నాయక్

మహాబూబాబాద్, ప్రతినిధి

బిజేపి నేత, గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు హుస్సెన్ నాయక్ చేపడుతున్న అశీర్వాదయాత్ర శనివారం మండలంలోని అనంతారం గ్రామంలో నిర్వంహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేసిఅర్ నిర్మించి ఇస్తానని ప్రజలను మోసం చేసిండన్నారు. 57సంవత్సరాలకే వృద్దాప్య పెన్షన్ ఇస్తానన్న కేసిఅర్ ప్రభుత్వం 65సంవత్సరాల వారికి కూడ పెన్షన్లు రావడం లేదన్నారు. దళితబందు, గిరిజన బందుల పేరిట అయా వర్గాల ప్రజలను ఓటు బ్యాంక్‌గా వాడుకుంటున్నాడన్నారు. రైతులకు రుణమాఫీ చేస్తానని మోసం చేశాడని రాబోవు రోజుల్లో కేసిఅర్ ప్రభుత్వంను గద్దె దించడానికి బిజేపి అభ్యర్ధులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోటి, సంతోష్, వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు అశోక్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు రాంచందర్‌రావు, అసెంబ్లీ కన్వీనర్ సిద్దార్ధరెడ్డి, సందీప్, సురేందర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# బతుకమ్మ.. బతుకమ్మ.. ఉయ్యాలో..

**ఘనంగా ప్రారంభమైన బతుకమ్మ వేడుకలు**

**గూడూరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త**

మండలంలోని అన్ని గ్రామాలు శనివారం బతుకమ్మ పాటలతో హోరెత్తిపోయాయి. ఎంగిలిపూల బతుకమ్మతో ఈ సంవత్సరం బతుకమ్మ ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మహిళలందరు రెట్టించిన ఉత్సాహంతో ఈ వేడుకను జరుపుకున్నారు. బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడానికి అన్ని గ్రామాల్లో ఏర్పాట్లు చేసారు. బతుకమ్మ వేడుక నిర్వహించే బహిరంగ స్థలాలు, దేవాలయాల్లో లైటింగ్ ఏర్పాట్లు చేసి మహిళలు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా చూసారు. తొలిరోజు పండుగలో భాగంగా శనివారం సాయంత్రం తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో బయలుదేరిన మహిళలు రాత్రి 8 గంటల వరకు ఈ వేడుకను కొనసాగించారు. పసుపు కుంకుమలు, వాయినాలు పరస్పరం అందించు కొని బతుకమ్మల చుట్టు డిజె పాటలకు అనుగుణంగా నృత్యాలు, కోలాటాలు వేసారు. మండల కేంద్రంలోని లక్ష్మీనారాయణస్వామి దేవాలయం, శివాలయం, హనుమాన్‌గుడి ప్రాంగణం, సాయిబాబా మందిరం, ముత్యాలమ్మ ఆలయాల ప్రాంగణాలు బతుకమ్మలతో తరలి వచ్చిన మహిళలతో కిటకిటలాడిపోయాయి. బిజెపి గిరిజనమోర్చా





రాష్ట్ర అధ్య క్షుడు జాటోతు హుసేన్ నాయక్ సతీమణి జమున బతుకమ్మలతో తరలివచ్చి సాయిబాబా మందిరం వద్ద అక్కడున్న మహిళలతో కలిసి సందడి చేసారు. స్థానిక సిఐ ఫణిధర్ సతీమణి రజిత కూడా సాయిబాబా మందిరంలో జరిగిన బతుకమ్మ వేడుకలో పాల్గొన్నారు.




## యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీల ఎన్నిక



**గూడూరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త**

మండలంలోని భూపతిపేట, చిన్నఎల్లాపురం గ్రామాల్లో యువజన కాంగ్రెస్ గ్రామ కమిటీల ఎన్నిక ప్రక్రియ నిర్వహించినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చిట్టె వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లికొండ మధు తెలిపారు. జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కంకర అయ్యప్పరెడ్డి ఆదేశాల మేరకు గ్రామ కమిటీల నియామయం చేపట్టినట్లు తెలిపారు. భూపతిపేట యూత్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడిగా ఎల్లబోయిన కార్తిక్, ఉపాధ్యక్షుడిగా లింగాల రాజశేఖర్, ప్రధాన కార్యదర్శిగా దొనికల కిరణ్‌గౌడ్, సహ కార్యదర్శులుగా ఎస్‌కె షాబీర్, పోగులకొండ సతీష్, కోషాధికారిగా భూక్య సురేష్, సభ్యులుగా మద్దెబోయిన రాజు, సురేష్, శివ, రమేష్, సుధీర్‌లు ఎన్నిక కాగా చిన్నఎల్లాపురం కమిటి అధ్యక్షుడిగా ఆవుల మహేష్, ఉపాధ్యక్షుడిగా గుగులోత్ యాకుబ్, ప్రధాన కార్యదర్శిగా పూస రాజుకుమార్, కార్యదర్శులుగా బానోతు వీరన్న, ంగోత్ కిషన్, కోషాధికారిగా కున్సోత్ హట్టి, సభ్యులుగా ప్రభాస్, రవి, మల్లేష్, సీతారాం, భద్రులు ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు వీరస్వామి, నరేష్‌రెడ్డి, శంకర్, మహేందర్, శివకృష్ణ, లక్ష్మీనారాయణ, కిషన్, రాజబాబు, కిషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు ప్రపంచానికి ఆదర్శం

**నెక్కొండ, అక్టోబర్ 14, ప్రభాతవార్త**

భారత రాజ్యాంగ నిర్మాత దేశానికి మహోన్నతమైన సేవలందించిన అంబేద్కర్ ఆశయాలు ప్రపంచానికి ఎంతో ఆదర్శనీయమని అంబేద్కర్ యువజన సంఘం నెక్కొండ మండల శాఖ అధ్యక్షులు ఈదునూరి యాకోబు అన్నారు. నెక్కొండ మండల కేంద్రానికి స్థానిక అంబేద్కర్ భవనంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ 67వ ధమ్మా దీక్ష ఉత్సావాలను అంబేద్కర్, బుద్ధుని చిత్రపటాలకు పూలమాలు అలంకరణ చేసి ప్రారంభించారన్నారు. 1956 అక్టోబర్ 14వ తేదిన నాగపూర్‌లో 6 లక్షల మందితో ధమ్మదీక్ష తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం పురస్కరించుకొని శనివారం అభివృద్ధి చెందిన అమెరికా



దేశంలోని మెరీనా ల్యాండ్ మైదానంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అంబేద్కర్ యొక్క ఆశయాలు ఆలోచనలు ఆర్థిక సామాజిక రాజకీయ రంగాలలో ప్రపంచ వ్యాప్తంగా అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవడం జరుగుతుంది. ప్రపంచ విజ్ఞానీగా పేరు ప్రతిష్టలు పొందిన తన జీవితం నేటి సమాజానికి అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాంకాల యాదగిరి, జిల్లా సహాయ కార్యదర్శి డా. ఈదునూరి వెంకటేశ్వర్లు, దళిత హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి తాటికాల యాకయ్య, దళిత సీనియర్ నాయకులు కొంగర సూర్యరావు, ఈదునూరి లింగయ్య, ఇటికాల యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఆరెల్లి రాములు

**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండలంలోని కనపర్తి గ్రామానికి చెందిన ఆరెల్లి రాములు ను కరీంనగర్ జిల్లా కోర్టులోని జిల్లా రెండవ అదనపు కోర్టుకి అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఆరెల్లి రాములు 1998 నుంచి అడ్వకేట్ వృత్తి నిర్వహిస్తూ కరీంనగర్ జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా కూడా పనిచేశారు. ఇప్పుడు అదనపు పబ్లిక్ ప్రాసి క్యూటర్ గా నియమించడం పట్ల కనగర్తి గ్రామస్థులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

## పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



**మల్యాల, ప్రభాత వార్త:**

కరీంనగర్ – జగిత్యాల ప్రధాన మార్గంలోని మల్యాల క్రాస్ రోడ్ వద్ద మున్నూరు కాపు సంఘం నాయకుల ఆధ్వర్యంలో శనివారం టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. పొన్నాల లక్ష్మయ్య పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రేవంత్ రెడ్డి కి సరికాదని, వెంటనే ఉపసంహరించుకోవాలని, రాబోయే ఎన్నికల్లో మున్నూరు కాపుల సత్తా చూపిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. అంతేకాకుండా మున్నూరు కాపు సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జగనం శ్రీనివాస్, జునుమోహన్, ఆర్. నారాయణ, పోతాని అశోక్ పాల్గొన్నారు.

## జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు గురుకుల విద్యార్థి నేహ ఎంపిక

**చొప్పదండి ప్రభాతవార్త:**

పట్టణంలోని సాంఘిక సంక్షేమశాఖ బాలికల కళాశాల గురుకుల విద్యార్థి రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్‌లో పాల్గొని జాతీయ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ఎల్ స్వాతి తెలిపారు. ఈ మేరకు నిజామాబాద్ జిల్లాలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలలో అన్ని గురుకులాల నుండి అత్యంత ప్రతిభ కలిగిన విద్యార్థులను ఎంపిక చేసి మళ్లీ అ విద్యార్థులతో హైద్రాబాద్‌లో ప్రతిభ పాటవ పోటీలను నిర్వహించి అత్యంత ప్రతిభ కలిగిన క్రీడాకారులను ఎంపిక చేయగా చొప్పదండిగురుకుల పాం ్శాలకు చెందిన తూముల నేహ అత్యంత ప్రతిభ కనబర్చి చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో నిర్వహించే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యింది. ఈ మేరకు పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్ స్వాతి పెరెంట్స్ కమిటి సభ్యులు విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించారు. తూముల నేహకు అత్యున్నత శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు, శారద యశోదలను ప్రత్యేకంగా అభినందించారు. గురుకులం నుండి క్రీడాకారులను జాతీయ స్థాయికి తీసుకు వెళ్లడం హర్షనియమని అన్నారు.



## విద్యార్థిని ప్రవళికది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే

**- అవినీతి అక్రమాలకు చిరునామాగా మారిన టిఎస్‌పిఎస్‌సి**
**- టిపిసిసి అధికార ప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ చొప్పదండి**

**గంగాధర ప్రభాతవార్త:**

హైద్రాబాద్‌లో గ్రూప్స్ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న ప్రవళిక ఆత్మహత్య చేసుకోవడం బాదాకరమని ప్రవళికది ఆత్మహత్య కాదు ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్య అని టిపిసిసి అధికార ప్రతినిధి కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం అన్నారు. ఈ మేరకు వారు మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల కోడ్ వస్తుందని తెలిసి కూడా డిఎస్సీ గ్రూప్స్ ఉద్యోగ పరీక్షలు నిర్వహించకుండా ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని అన్నారు. నాడు ప్రత్యేక రాష్ట్రం కోసం ఆత్మ బలిదానాలు చేసుకున్నది. నేడు ఉద్యోగాల కోసం ఆత్మహత్యలు చేసుకుంటున్నది విద్యార్థులేనని అన్నారు. నీళ్ల నిధులు నియామకాల్లో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయంతోనే ప్రత్యేక తెలంగాణ ఉద్యమం జరిగిందని అన్నారు. లక్షలాది మంది యువత ఏళ్ల తరబడి ఉద్యోగాల కోసం కోచింగ్ సెంటర్లలో ప్రిపేర్ అవుతున్నారన్నారు. ఎన్నికలు ఉన్నాయని తెలిసి కూడా ఉద్యోగ పరీక్షలు వాయిదా వేస్తూ నిరుద్యోగ ఆశయాలను సిఎం కెసిఆర్ నీరుగార్చారని ఏద్దేవా చేశారు. టిఎస్‌పిఎస్‌సి అక్రమాలకు అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిం దని, ఏ పరీక్షను సరిగా నిర్వహించకుండా టిఎస్‌పిఎస్‌సి సభ్యులు వ్యవహరించాలని అన్నా రు. విద్యార్థులు, నిరుద్యోగులు తొందరపడి నిర్ణ యాలు తీసుకోవద్దనిఅన్నారు. ఈ కార్యక్రమంలో రామడుగు, బోయినిపల్లి మండల అధ్యక్షులు బొమ్మరవేణి తిరుపతి, వన్నెల రమణారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్, వీరేశం, సుధీర్ పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం పాటుపడాలి

**ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు వివరించాలి**

**వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్**

ఐనవోలు,ప్రభాతవార్త

రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ అహర్నిశలు పని చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మెలే ్య క్యాంప్ కార్యాల యంలో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఎని ్నకల ప్రచార శైలి అను రించాల్సి న పద్ధతులపై నాయకులతో చర్చించారు. ఈ స ందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ



గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని సూచించారు. ప్రతి గడపకు వెళ్లి గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్ర మాలను వివరించాలని సూచించారు. బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థా యిలో ప్రచారం నిర్వహించాలని తెలిపారు. అభివృద్ధి వైపే వర్ధన్నపేట నియో జకవర్గ ప్రజలు ఉంటారని, మరోసారి లక్ష మెజా ర్టీతో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. మళ్లీ మూడో సారి రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం, కేసీఆర్ సీఎం కావడం ఎవరు అడ్డుకోలేరని తెలిపారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, ఎంపీపీ మార్నేని మధుమతి, జడ్పీ కో-ఆప్షన్‌మెంబర్ ఉస్మాన్‌అలీ, వైస్ ఎంపీపీ తంపుల మోహన్, మండల రైతుబంధు సమితి కో-ఆర్డినేటర్ మునిగాల సమ్మయ్య, మండల పార్టీ అధ్యక్షుడు పోలేపల్లి శంకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బుర్ర రాజశేఖర్‌గౌడ్, మండల నాయకులు మజ్జిగ జైపాల్, ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారపార్టీలో అసమ్మతి ముసలం

**కారకు గుడ్ బై చెప్పేందుకు సిద్ధమవుతున్న ముఖ్యనాయకులు**

**త్వరలో హస్తం గూటికి చేరేందుకు రంగం సిద్ధం ....?**

**పార్టీలో ప్రాధాన్యత లేదని ఆరోపణలు**

**తీవ్ర అసహనానికి గురవుతున్న కీలక నేతలు**

**అధిష్టానం దృష్టి సారించకుంటే రానున్న ఎన్నికల్లో తీవ్ర ప్రభావం**

ఏటూర్‌నాగారం,అక్టోబర్ 14, ప్రభాతవార్త:

అధికార బీఆర్ఎస్ పార్టీలో అసమ్మతి ముసలం చాప కింద నీరులా వ్యాప్తి చెందు తుంది. ఏటూర్‌నాగారం మండల కేంద్రంలో ఆసక్తికర రాజకీయ పరిణామాలు ఇటీవలే చోటు చేసు కుంటు న్నాయి. ఎన్నికలు సమీ పిస్తుంటే అధికార పార్టీ ముఖ్య నేతలు కొందరు కారుకు గుడ్ బై చెప్పి హస్తం గూటికి వెళ్లేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు సమా చారం. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ జెండా మోసూ పార్టీ కోసం పనిచేసిన తమకు పార్టీలో సముచిత స్థానం లేదని ముఖ్య నాయకులు, కొందరు కార్య కర్తలు అసహనం వ్యక్తం చేస్తున్నట్లు సమా చారం. పార్టీలోని కొంత మంది ప్రవర్తన తీరుతో తాము మనో వేధనకు గురవుతున్నట్లు సమా చారం. ఇటీవలే ఏటూర్ నాగారం, పీఏసిఎస్ చైర్మన్ కూనూరు అశోక్ గౌడ్ పార్టీని వీడి త్వరలో కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది . అదే బాటలో మరికొంత మంది ముఖ్య నాయకులు ఆలోచన చేస్తున్నట్లు



విశ్వసనీయ సమాచారం. పార్టీలో కొంత మంది ఒంటెద్దుపోకడ పోవడం వల్లే తాను మనస్థాపానికి గురైనట్లు అశోక్ గౌడ్ సన్నిహుతల వద్ద తెలిపి నట్లు సమా చారం. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు స్వగ్రా మంలోనే అసమ్మతి రాగం బయటకు రావ డంతో ఆసక్తికర చర్చ జరుగుతుంది. ఏది ఏమైనా అదిష్టానం మరియు జిల్లా అధ్యక్షులు దృష్టి సారించ కుంటే త్వరలో జరిగే ఎన్నికలలో ప్రభావం చూపే అవకాశం ఉందని పలువురు చర్చించు కుంటున్నారు.

# స్వేచ్ఛా, నిష్పక్షపాత ఎన్నికలు జరిపించడమే పోలీసుల లక్ష్యం

**ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలి**

**2 అంతర్రాష్ట్ర, 5 అంతర్ జిల్లా చెక్ పోస్టులు**

**రూ.50 వేలకు మించి నగదు వెంట తీసుకురావద్దు**

**ఒకవేళ తీసుకు వస్తే తగిన ఆధారాలు సమర్పించాలి**

**ములుగు జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ గౌస్ ఆలం**

ములుగు, అక్టోబర్ 14, ప్రభాతవార్త :

ములుగు జిల్లాలో స్వేచ్ఛా పూరిత, నిష్పక్షపాత ఎన్నికలు నిర్వహించడమే పోలీసు లక్ష్యమని ములుగు జిల్లా ఎసీ ్ప గౌస్ ఆలం అన్నారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6 నెలల క్రితమే ఎన్నికలకు సంబంధించి జిల్లా పోలీస్ అధికా రులతో 8 సార్లు సమావేశాలు నిర్వ హించడం జరిగిందని తెలిపారు. ములుగు జిల్లాకు చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో బీజాపూర్ జిలా ్లతో సుమారు 100 కిలో మీటర్లు అంతర్ రాష్ట్ర సరిహద్దు కలిగి ఉన్నందున జిల్లా ఎస్పీ స్థాయిలో రెండు సార్లు



అంతర్ రాష్ట్ర సమావేశాలు జరిగాయని అలాగే సబ్ డివిజన్ అధకారి, స్టేషన్ హౌజ్ ఆఫీసర్ స్థాయిలో పలు సమావేశాలు జరిగాయని, 2 అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులను, 5 అంతర్ జిల్లా చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని, దీని ద్వారా డ్రగ్స్, మద్యం, నగదు, విలువైన లోహాల అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందని తెలిపారు. ఆధారాలు లేకుండా 50 వేలకు పైగా నగదు కలిగి ఉండి పట్టుబడితే సీజ్ చేస్తామని, ఆధారాలతో గ్రీవెన్స్ కమిటీలో నిరూపిస్తే వారి డబ్బులు వారికి తిరిగి ఇస్తామని ఆయన పేర్కొనానరు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అక్టోబర్ 9న వెలువడినందున వాటి మార్గదర్శకాలు చాలా కఠినంగా ఉంటాయని, అతిక్రమిస్తే సువిధ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని లేదా 1950 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చని ఎస్పీ తెలిపారు. ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ప్రచారానికి అనుమతి ఉంటుందని, మావోయిస్టల హాని ఉన్న ప్రాంతాల్లో సూర్యా స్తమయం తర్వాత ప్రచారం చేయరాదని పోలీస్ శాఖ వారు ఇచ్చిన మార్గ దర్శకాలను మాత్రమే పాటించా లని దీనికి నోడల్ ఆఫీసర్‌గా ఎన్. రవీందర్‌ను నియమించారని, మావో యిస్టు సంబంధిత అనుమతులకై ఓఎస్‌డి ఉంటారని ఎస్పీ గౌస్ ఆలం పేర్కొన్నారు. ప్రజల్లో మనోధైర్యం నింపేందుకు సీఆర్పీఎఫ్ ప్రత్యేక బలగాలతో రూట్ మార్చ్ ఫ్లాగ్, మార్చ్ పెట్రోలింగ్ నిర్వహిస్తామని వివరించారు. సోషల్ మీడియాలో అసత్యపు వార్తలు వచ్చినప్పుడు ముందుగా పోలీసు వారిచే వివరణ తీసుకొని ప్రచారం ప్రచురించాలని కోరారు. ఎన్నికలు సమీపిస్తున్నందున 1100 లీటర్ల ఐడి మధ్యాన్ని స్వాధీనం చేసుకున్నామని, రౌడీ షీట్ సస్పెక్ట్ షీట్ ఉన్న 760 మందిని 250 మందిని ఇప్పటికే బైండోవర్ చేశామని ఎస్పీ తెలిపారు.

## మృతుని కుటుంబానికి మంత్రి ఎర్రబెల్లి పరామర్శ

రాయపర్తి, అక్టోబర్ 14, ప్రభాతవార్త

మండలంలోని శివరామాపురం గ్రామ పరిధిలోని సుభాష్‌తండాలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్య జగన్‌తండ్రి భూక్య చంద్రునాయక్ ఇటీవల మరణించగా శనివారం మృతుని చిత్రపటానికి రాష్ట్ర పంచాయతీరాజ్



గ్రామీణా భివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయా కర్‌రావు నివాళ్లర్పించి కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఉందాటి సతీష్, అధికార ప్రతినిధి తాళ్లపల్లి సంతోష్‌గౌడ్, సర్పంచ్ చెడుపాక కుమార్, ఉపసర్పంచ్ శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయే

గంగారం, అక్టోబర్ 14, ప్రభాతవార్త



వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి రాబోయేది కాంగ్రెస్‌పార్టీయేనని, రాష్ట్ర ప్రజల కష్టాలు త్వరలోనే తీరనున్నాయని ములుగు ఎమ్మెల్యే, ఎఐసిసి మహిళా కార్యదర్శి డాక్టర్ ధనసరి సీతక్క అన్నారు. గంగారం మండలంలోని పలు గ్రామాల్లో శనివారం సీతక్క స్థానిక ఆ పార్టీ నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కామారం, జంగాలపల్లి గ్రామాల్లో పలువురు కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సీతక్క వారికి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌పార్టీలోకి ఆహ్వానించారు. తన పదవి కాలం మొత్తం ఒక ఎమ్మెల్యేగా ప్రజల మనిషిగా అనేక సేవా కార్యక్రమాలు అందించడం జరిగిందన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలందరు కాంగ్రెస్‌పార్టీనే ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు, ఎంపిపి సువర్ణపాక సరోజన, జెడ్పీటీసి ఈసం రమ, వైస్‌ఎంపిపి ముడిగ వీరభద్ర, పోతయ్య, పలువురు సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

కేసముద్రం రూరల్, అక్టోబర్14, ప్రభాతవార్త



మండలంలో పలు గ్రామాల్లో శనివారం మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు అంబరా న్నంటాయి. మండలంలోని నారాయ ణపురం, కల్వల గ్రామాల్లో మహిళలు నూతన వస్త్రాలు ధరించి పెద్ద చిన్న తారతమ్యం లేకుండా అందరు కలసి తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చుకొని తమకు అనువుగా ఉన్న ప్రదేశానికి తీసుకెళ్లి బతుకమ్మల చుట్టూ చేరి కోలాటాలు వేశారు. చివరగా గౌరమ్మ పాట పాడి బతుకమ్మలను నిమజ్జనం చేశారు. తమ వెంట తెచ్చుకున్న ప్రసాదాలను ఒకొరికొకరు పంచుకొని వాయినాలు ఇచ్చుకున్నారు. ఇదిలా ఉండగా మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ కూడా తన కూతురు తేజస్వినితో కలిసి కేసముద్రం మండలంలో జరిగిన బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొని సందడి చేసారు. ఆయన వెంట స్థానిక ప్రజాప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

## పాలియేటివ్ ప్రోగ్రాంతో నొప్పి నుండి ఉపశమనం

**1612 మందికి ఇంటి వద్దనే చికిత్స**

**కుటుంబ సభ్యులకు వైద్యుల కౌన్సిలింగ్**

డి.ఎం.అండ్.హెచ్.ఓ డా.అల్లెం అప్పయ్య

ములుగు, అక్టోబర్ 14, ప్రభాతవార్త :

కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు ఎన్పీడీ ప్రోగ్రాంలో భాగంగా పాలి యేటివ్ అనగా నొపి ్ప నుండి విముక్తి కలిగించే కార్యక్రమాన్ని ములుగు జిల్లాలో



ప్రారం భించి సంవత్సరం కావస్తున్నందున కమీషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం ములుగు జిల్లా ఆసుపత్రిలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. అల్లెం అప్పయ్య ఆధ్వర్యంలో పాలియేటి కేర్ విభాగంలో పాలియేటు కేర్ మెడికల్ ఆఫీసర్, స్టాఫ్ నర్స్ సిబ్బంది ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డా. అప్పయ్య మాట్లాడుతూ ఇప్పటి వరకు దాదాపుగా 1612 మందిని వారి ఇంటి వద్దనే ఆలనా వెహికిల్ లో వెళ్లి వారికి తగు చికిత్స చేయడం జరిగిందని తెలిపారు. అలాగే 209 మందిని పాలియేటు కేర్ విభాగంలో చేర్చుకొని వైద్యం అందించడం జరిగిందని అన్నారు. పాలియేటివ్ కేర్ ప్రోగ్రాం వలన ఎవరైతే బెడ్ రీడన్ అయితారో ఆశాల ద్వారా సమాచారం రాగానే వైద్య సిబ్బంది వారి ఇంటికి వెళ్లి వారికి కౌన్సిలింగ్ వారి కుమారులు, కుమార్తెలు, కోడళ్లకు ముఖ్యంగా కుటుంబ సభ్యులు అందరికీ ఏ విధంగా నడుచుకోవాలో అవగాహన కలి ్పంచడమే కాకుండా వారికి తగిన మందులు ఇచ్చి ఉపశమనం కలిగించడమే ఈ ప్రోగ్రాం ఉద్దేశ్యమని డా. అల్లెం అప్పయ్య వివరించారు. ఈ కార్యక్రమంలో పాలియేటివ్ కేర్ డా.వినయ్ కుమార్, స్టాఫ్ నర్స్‌లు పాల్గొన్నారు.